నవతెలంగాణ

నల్లగొండ

1

గురువారం అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఎర్రావులపాడు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నామ అరుణ్ అనే వ్యక్తి తన పొలంలో మోటార్ పనిచేయడం లేదని అదే గ్రామానికి చెందిన పరిక గోపయ్య అనే వ్యక్తి వ్యక్తిని తీసుకెళ్లడం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజులు వేసే క్రమంలో గోపయ్యకు విద్యుత్ షాక్ తగలడంతో కింద పడిపోయాడు. వెంటనే గమనించిన స్థానికులు గోపయ్యను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందడం జరిగిందని తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు కాగా మృతునికి భార్య ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు.

సత్తయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మునుగోడు



నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస విడిచే వరకు ఎర్రజెండా పక్షాన పోరాడిన బోడిసె సత్తయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు సైనికులా పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మునుగోడు మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో సత్తయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపానికి నివాళులర్పించి మాట్లాడారు. గ్రామంలో ప్రజా అవసరాల కోసం ప్రజల హక్కుల సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాలలో సత్తయ్య కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డోలు దెబ్బ వ్యవస్థాపకులు మాల్గా యాదయ్య, దొండ ఎంకన్న, బోడిసె నరసింహ, బోడిసె మహేందర్, శివ, బండారి మల్లేశం, బండారి బీరప్ప, అండాలు పాల్గొన్నారు .

తెలంగాణలో బీఆర్ఎస్‌కు మనుగడ లేదు



- జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-నిడమనూరు

తెలంగాణ రాష్ట్రం లో బిఆరెస్ పార్టీ మనుగడ లో లేదని రోడ్లు రవాణా సినిమాటోగ్రాఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్ ఫాంక్షన్ హాల్లో జరిగిన వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. నూతన మార్కెట్ చైర్మన్ గా అంకతి సత్యం తోపాటు వైస్ చైర్మన్‌గా బూసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ లను వారు ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో బీఆరెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో గోరంగా విఫలం అయ్యిందని తెలిపారు. నల్గొండ జిల్లాప్రజలు ఫ్లొరైడ్ నుండి విముక్తి చెందెందుకు జల సాధన ద్వారా సాగర్ ఎత్తిపోతల ద్వారా నీళ్లు అందించిన ఘనత కాంగ్రెస్ కె దక్కిందని పేర్కొన్నారు. రైతు ఇప్పటికే రాష్టంలో అర్హులైన ప్రతీ రైతుకు 2 లక్షల రుణమాఫీ చేశామని ఇంకా అర్హులైన రైతు లకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇప్పటికే ఏడు వేల ఆరు వందల మందికి రుణమాఫీ చేసామని తెలిపారు.సన్నాలు పండించిన రైతులకు బోనస్ కింద ఐదు వందలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ లో ఇప్పటికె కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల ధన్యన్ని పండించి దేశ చిత్ర పాటం లో తెలంగాణ రాష్టం ముందుందని తెలిపారు. అయిల్ ఫామ్ సాగు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రైతులు ఎక్కువ సంఖ్యలో ఆ దిశగా సాగు వైపు మల్లాలని కోరారు. పదేళ్లు పాలించిన బిఆరెస్ ప్రభుత్వం ఏడు వేల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్టన్ని ఉంచారని పేర్కొన్నారు. జిల్లాకు 516కోట్ల వ్యయం తో రోడ్ల పనుల ను కేటాయించడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్ర లోని గ్రామాల నుండి హాజరైనా కాంగ్రెస్ కార్యకర్తల తో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి బస్టాండ్ నుండి మార్కెట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రాగువీర్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ రెడ్డి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ కుమార్ డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ యడవల్లి రంగశాయి రెడ్డి రాష్ట్ర యువజన కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డి కొండేటి మల్లాయ్య జడ్పీటీసి నందికొండ మట్టారెడ్డి మల్లేశ్వారి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: రహదారులు, రోడ్లు, భవనముల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు బుధవారం మండలంలోని పలు అభివృద్ధిపనులకు సంబందించిన శిలాపలకాలను ఆవిష్కరణ చేశారు. మండలంలోని బట్టుగూడెం పంచాయతీ పరిధిలోని ముసలమ్మచెట్టు, పెద్దగూడెం స్టేజీ వద్ద శంకుస్థాపన చేశారు. మునలమ్మ చెట్టు రోడ్డు నుంచి, గుర్రంపూడు రోడ్డు 15 కిలోమీటర్లు దూరం విస్తరణకు రూ. 26 కోట్లు, అదేవిదంగా పెద్దగూడెం నుంచి అన్నారం రోడ్డు విస్తరణ పనులకు రూ.11 కోట్లతో వేసిన శిలాపలకాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పార్లమెంట్ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఉమ్మడి శాసన మండలి సభ్యులు యం.సి. కోటిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ మోహన్‌నాయక్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, తహసీల్దార్ సరోజ పావని, ఏంపీడీఓ ఉమాదేవీ, కార్యనిర్వాహక ఇంజనీర్ యాకూబ్, పర్యవేక్షణ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

నల్గొండ కలెక్టరేట్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖామంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ, జిల్లా పరిషత్ స్టడీ సర్కిల్‌లో చదువుకుంటూ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కోరిక మేరకు ప్రముఖ స్వచ్చంద సంస్థ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.1.65 లక్షల విలువగల పుస్తకాలని బుధవారం నల్గొండలో తన క్యాంపు కార్యాలయ ఆవరణంలో జెడ్పీ స్టడీ సర్కిల్, గ్రంధాలయ సంస్థకు అందజేసి మాట్లాడారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా జెడ్పీ సీఈఓ నంద్యాల ప్రేమ్ కరణ్ కుమార్‌రెడ్డి, స్థానిక గ్రంధాలయ లైబ్రేరియన్ బాలెమ్మలకు మంత్రి సూచించారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను అందచేసిన మంత్రికి జెడ్పీ సీఈఓ, గ్రంధాలయ లైబ్రేరియన్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీఈఓ ఎంవి. గోనా రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కొలనుపాక రవికుమార్ పాల్గొన్నారు.



ఎర్రజెండాతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- సీఐటీయూలో చేరిన 300 మంది కార్మికులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎర్రజెండాతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వివిధ రాజకీయ పార్టీల కార్మిక సంఘాలకు చెందిన 300 మంది ఎఫ్‌సీఐ హమాలీ కార్మికులు ఆయా కార్మిక సంఘాలకు రాజీనామా చేసి బుధవారం జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీఐటీయూ కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రైతాంగ, కార్మిక పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులు సొసైటీగా ఏర్పడి సంఘంలో సభ్యత్వాలు తీసుకొని ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం కోసం అధికారులపై ఉద్యమాల ద్వారా ఒత్తిడి తీసుకురావాలన్నారు. కార్మికులు కలిసికట్టుగా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని, నిరంతరం తాను అందుబాటులో ఉండి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రవినాయక్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, కార్మికులు లాలు నాయక్, బిక్ష నాయక్, మౌలా, చిన్న, రామారావు, విజయ్, బాలాజీ, చిన్న, బాల, కృష్ణ, చందర్, చత్రు, విల్లు, దిప్లా,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE II ADDL, SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.NO.998 OF 2022

BETWEEN:
D.KRISHNAIAH ...Plaintiff
AND
K.ANASUYA & OTHERS ...Defendants

10.PABBALI NAGALAXMI W/o Santhosh Aged about: 27yrs, Occ: Household, R/o 5-3 main, Raghunadhpur Village, Rajapet Mandal, Nalgonda District. T.S.

Whereas the above named Plaintiff has filed suit for Declaration and the above named party is arrayed as Defendant No.10 is hereby wanted to appear in this suit in person or by a pleader duly instructed **on the 25th day of october 2024 at 10.30 O'Clock** in the forenoon to Show Cause of against the suit if any, failing which the said suit will be heard and determined exparty.

//By order Hon'ble Court//
M/s.BHUVANESHWARI DEVI & ASSOCIATES
2-2-880, AMBERPET, HYDERABAD-500 013.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No.A.A/CF/NO/MNL/NLG/ 236 Of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Nalgonda Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o.Pichaiah, Age about 39yrs, R/o.Nalgonda town & District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.EESAM SUAJATHA , W/o.ANIL KUMAR, Age about 0 yrs, Occ: HOUSE WIFE, R/o.H.No.6-85, MARRIGUDEM, NALGONDA TOWN & DIST-508001.
2.EESAM ANIL KUMAR, S/o. MARAIAH, Age about 38yrs, Occ: DIVISINONAL ACCOUNTS OFFICER, R/o.H.No.6-85, MARRIGUDEM,NALGONDA TOWN & DIST-508001.
3.KURMIDDA PAPAIAH, S/o. LAXMAIAH, Age about 54yrs, Occ: SR ASST, R/o.H.No.1-125, BABASINGARAM,HYATH NAGAR RANAGAREDDY,HYD-501505.
4.GANIMALLA VIJAY VARDHAN, S/o.RAMULU, Age about 49yrs, Occ: JR ASST, R/o.6-249. BC KONDAMALLEPALLY,NALGONDA DIST-508243.
5.GANIMALLA SRI RAMULU, S/o.BUCHI RAMULU, Age about 47yrs, Occ:TEACHER, R/o.H.No. 6-136,CHINNA SDISERLPALLY, KONDAMALLEPALLI,NALGONDA DIST-508243.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTN01T08J Ticket No.33 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.NG271219P243 and date on 27-12-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.2,98,494-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, ADDL.DISTRICT JUDGE :: AT SATHUPALLI
M.V.O.P.NO. 563 OF 2021

Between:
Are Sindu ------ Claim Petitioner
And
Kavali Chennaiah And Others ---- Respondents

To
Respondent No.4
SHAIK MURTHUZA, S/o. Hussain, age : 48 years,Occu: Driver of Lorry ,R/o. Halia Village, Hanumula Mandal, Nalgonda Dist.

నోటీసు

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్, పైన తెలిపిన న్యాయస్థానం నందు క్లయిమ్ పిటీషన్ దాఖలు పరచి యున్నారు. **అట్టి దావా తేది : 21-10-2024న వాయిదా ఉన్నది.** కావున పైన తెలిపిన కేసులో రెస్పాండెంట్ నెం.4 షేక్ ముర్తుజా గారి హాజరు కొరకు ఉన్నది, కావున పైన తెలిపిన రెస్పాండెంట్ నెం. 4 షేక్ ముర్తుజా **ది : 21-10-2024 న ఉ.గం. 10-30 ని.లకు** పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

సత్తుపల్లి
16-10-2024 **బి. హెచ్. కిషోర్ కుమార్**
న్యాయవాది, ఖమ్మం
సెల్ నెం 9440834239

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A.C.F.NO/MNL/NLG/ 240 of 2024

Between:-
M/s.KAPIL CHITS (TELANGANA) PVT.LTD.Nalgonda Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah ,Age about 39 yrs, R/o.Nalgonda town & District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Medaboina Mallikharjun , S/o. Muthyalu, Age about 42 yrs, Occ: Conductor, R/o.H.No.1-7, Vatti marthi(V), Chityal(M), Nalgonda (D)-508254.
2.Doddi Saidulu, S/o.Penkulu, Age about 45 yrs, Occ: RTC Driver, R/o.H.No.4-52, Talla Yellamla(V), Chityal(M), Nalgonda(D)-508244.
3.Bada Bogesh, S/o.Muthaiah,Age about 44yrs, Occ:RTC Driver, R/o. H.No.Pedakaparthy(V),Chityal(M), Nalgonda (D)-508114.
4.Lingala Venu Gopal, S/o.Ramulu Age about 43yrs, Occ: RTC Driver. R/o.H.No.5-43, New SC Colony, Pallepahad(V), Narketpally(M), Nalgonda(D)-508111.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTN01T10J Ticket No.30 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.NG250121P013 and date on 25-01-2021 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.4,43,671-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt.23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No. MNL/NLG/ 65 Of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Rachakonda Naga Raju, S/o. Kanakamallu, Age about 35 years, Occ: Business, R/o. H.No. 1-1-45/1/4, Thallagadda, Suryapet Town & District.
2. Rachaknda Naveen, S/o. Kanakamallu, Age about 34 years, Occ: Business,R/o. H.No. 1-1-45/1/4, Thallagadda, Suryapet Town & District.
3. Machukonda Gopinath, S/o. Kirshna, Age about 36 years, Occ: Business,R/o. H.No. 2-6-227, Rapolugudi Bazar, Suryapet Town & District.
4. Garre Laxminarayana, S/o. Krishna Murthy, Age about 44 years, Occ: Business, R/o. H.No.1-2-205, Shankar Villas Centre, Suryapet Town & District.
...Defendants/Opponents/ Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TSPT24F Ticket No.46 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.104/2018 and date on 02-05-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs.31,537-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/NO/MNL/NLG/ 242 Of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Nalgonda Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o.Pichaiah, Age about 39 yrs, R/o. Nalgonda town & District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Perla Govardhan,S/o. Ramulu, Age about 32 yrs, Occ: Business, R/o.H.No.1-16/1, Shashamamm gudem, Nalgonda Town & Dist-508001.
2.Cheruku Suhas, S/o.Sudhakar, Age about 32yrs, Occ: Business, R/o.H.No.1-16/1, Shashamamm gudem, Nalgonda Town & Dist-508001.
3.Mohammad Akhil, S/o.Taqee, Age about 30yrs, Occ:Business, R/o.H.No.08-02-107, Darushafa Colony, Nalgonda Town & Dist-508001.
4.Shaik Abdul Aziz, S/o.Gulam Gouse, age about 53yrs, Occ: Business, R/o.5-06-131, Bottuguda Nalgonda Town & Dist-508001.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTN01T10J Ticket No.05 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.NG250121P013 and date on 25-01-2021 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.2,40,600-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt.23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 83 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Kodada Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, age about 39years, R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Gandu Laxminarayana, S/o. Narsaiah, age about 37 years, Occ: Teacher,R/o. H.No.8-27,Betholu Village, Chilukuru Mandal, Suryapet District.
2. Danthuri Saidulu, S/o. Punnaiah, age about 46years, Occ: Teacher, R/o.H.No. 1-206, Lingala Village, Kodad Mandal, Suryapet District.
3. Ramisetty Laxmaiah, S/o. Kanakaiah, Age about 45 years, Occ: Teacher, R/o.H.No.2-50/1, Jerripothulagudem Village, Chilu kuru Mandal, Suryapet District.
4. Bethu Saidulu, S/o. Sathyam, age about 48years, Occ: Teacher, R/o. H.No.1-62, Jerripothulagudem Village, Chilukuru Mandal, Suryapet District.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TKDT02G Ticket No.24 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.278/2018 and date on 26-10-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs.1,03,016-00 You are hereby directed to appear before the Deputy Registrar of Chits/ Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A.C.F.NO/MNL/NLG/ 245 of 2024

Between:-
M/s.KAPIL CHITS (TELANGANA) PVT.LTD. Suryapet Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Shaik Jaheer, S/o.Janimiya, Age about 43yrs, Occ: Business, R/o. H.No.1-6-141/46/F, Sri Ram Nagar Ward No.7, Suryapet Town & District-508213.
2.Sheik Jani Shareer, S/o.Kasim, Age about 55yrs, Occ: School Asst R/o.H.No.2-62, Lingala Village, Penpahad Mandal, Suryapet District-508213.
3.Shaik Jani Babu, S/o. Sharfoddin Age about 55yrs, Occ:Record Asst R/o.H.No.1-6-141/46/F, Sri Ram Nagar, Ward No.7, Suryapet Town & District-508213.
4.Shaik Khajamohinoddin, S/o. Abdul Hussen, Age about 43 yrs, Occ: Mandal Surveyor, R/o.H.No. 1-6-141/46/F, Sri Ram Nagar, Ward No.7, Suryapet Town & District-508213.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTS01T11J Ticket No.05 Which was sanctioned bearing prior sanction order No.Vide PSC No.NG241220P234 and date on 26-05-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.3,00,097-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt.23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 84 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Kodad Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, age about 39years, R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Shaik Hussain Bee, W/o. Khaseem, Age about 57 years, Occ:House Wife,R/o. H.No.6-69/2, Bodribazar, Kodad Town, Suryapet District.
2. Shaik Gouse Mohiddin, S/o.Bhikkan about 50 years, Occ:, Work InspectorGr-2, R/o.H.No.1-8,Main Road, Munagala Village & Mondal, Suryapet District.
3. Kotte Linga Raju, S/o. Ramulu, Age about 33 years, Occ: Business,R/o.H.No.1-17, Gudibanda Village, Munagala Mondal, Suryapet District.
4. Shaik Khaleel,S/o. Khasim, Age about 40 years, Occ:Business, R/o. H.No.6-69/2, Bodribazar, Kodad Town, Suryapet District.
...Defendants/Opponents/ Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TKDT10F Ticket No.35 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.427/2017 and date on 31-10-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs.8,141-00 You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator,Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 87 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Kodad Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, age about 39years, R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Vattikuti Veeraswami, S/o. Pedda Venkateshwarlu, Age about 35 years, Occ:Business, R/o. H.No.4-41, Thallamalkapuram Village, Garidepalli Mandal, Suryapet Dist.
2. Gandu Laxmi Narayana, S/o. Narsaiah, Age about 37 years, Occ: Teacher, R/o. H.No.8- 27, Bethavolu Village, Chilukur Mandal, Suryapet District.
3. Ranabothu Prabhakar Reddy, S/o. Venkat Reddy, Age about 43 years, Occ:Teacher, R/o. H.No.2-264,Jerripothulagudem Village, Chilukur Mandal,Suryapet District.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982,
for the chit series TKDT02G Ticket No.41 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.287/2018 and date on 26-10-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs.91,325-00 You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 80 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Kodad Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, age about 39years, R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Chadapangu Savithri, W/o.Vijay Kumar, Age about 35 years, Occ:House WifeR/o.H.No.6-111/2, Vepalasingaram(V),Huzurnagar(M) , Suryapet Dist-508204
2. Annaepaka Pitchaiah, S/o.Pedda Kotaiah, Age about 49 years, Occ: Driver APSRTC-370146, R/o. HNo.4-291/1, S.C.Colony, Mangollu, Krishna Dist.-521178
3. Kote Linga Raju, S/o.Ramulu, Age about 33 years, Occ:Business in Kapil,R/o.H.No.1-17, Gudibanda (V), Kodad (M), Suryapet District-508206.
4. Chadapangu Vijay Kumar, S/o.Venkateshwarlu, Age about 35 years, Occ: Doctor,R/o.H.No.2-50/1, Vepalasingaram (V), Huzur nagar (M), Suryapet Dist-508204
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982,
for the chit seriesTKDT09F Ticket No.47 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.331/2017 and date on 29-08-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 3,853 -00 You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 66 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD. Suryapet-2 Branch, Represented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o. Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Sripathi Ramakrishna, S/o. Adhisheshu, Age about 44 years, Occ: Teacher, R/o. H.No. 11-14/15/O, Vinayaka Nagar, Suryapet Town & District.
2. Soorarapu Lingaiah, S/o. Yesaiah, Age about 40 years, Occ: Teacher, R/o. H.No. 1-8-47/B Church Compound, Suryapet Town & District.
3. Komirisetti Lingaiah, S/o. Jagannadam, Age about 42 years, Occ: Teacher, R/o. H.No. 45-45, SC Colony, Koppole, Nalgonda District.
...Defendants/Opponents/ Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982,
for the chit series TSUM01H Ticket No.03 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.107/2019 and date on 25-04-2019 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs. 47,369 -00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A/CF/No.MNL/NLG/ 78 OF 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT. LTD, Kodad Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, age about 39years, R/o. Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1. Palaki Naresh , S/o.Gandhi , Age about 36 years, Occ: Pvt Employee R/o.H.No.3-53, Dorakunta (V) kodad (M), Suryapet District. -508206.
2. Boddupalli Ravindra Babu, S/o.Chinna Ramulu, Age about 44 years, Occ:Pvt Employee, R/o.HNo.1-187, Vilasingaram (V) Nadigudem (M) Suryapet District,-508234.
3. Kanagali Gopinandh, S/o.Srinivasa Rao, Age about 29 years, Occ:Pvt Employee, R/o. H.No. 3-176, Dorakunta (V) kodad (M), Suryapet District. -508206.
4. Suryadevara Siva Prasad , S/o.Lakshminarayana, Age about 36 years, Occ: Business,R/o .H.No .2-121, Thammarabanda palem (V),kodad (M), Suryapet District. -508206. ...Defendants/Opponents/ Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982,
for the chit seriesTKDT10F Ticket No.30 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.427/2017 and date on 31-10-2017 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982. As on the date of filing disputed Claim is Rs.9,855 -00 You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done. Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

కంప చెట్లతో.. ప్రయాణం సాగేదెలా..?



నవతెలంగాణ-పెన్‌పహాడ్

రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగటం వలన ప్రయాణం జరిగేదెలా అని పలు గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మండల పరిధిలోని ధర్మాపురం నుండి మండల కేంద్రానికి వెళ్ళే రోడ్డుకి ఇరువైపులా ఈ విధంగా కంపచెట్లు పెరగడంతో నిత్యం ఇదే రోడ్డుపై ప్రయాణించే వారు, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళేవారు చుట్టూ అలుముకున్న చెట్లతో, మూల మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కానరాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అంతేకాక చెట్లు పెరిగి వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు ధర్మాపురం నుండి మండల కేంద్రంకు వెళ్లే రహదారికి ఇరువైపులా అలుముకున్న కంపచెట్లను తొలగించాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

సాఫ్ట్‌వేర్ రంగంలో కోదాడకు పేరు తేవాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్



సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించి కోదాడ పట్టణానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రావిళ్ళ కృష్ణారావు నివాసంలో ఆమె మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబుతో కలిసి రావిళ్ళ సాయిశ్రీ కి అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు పొందాలన్నారు. అనంతరం సాయి శ్రీ మాట్లాడుతూ దసరా సందర్భంగా అమెరికా నుండి జన్మభూమి కోదాడకు వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అమెరికాలో కూడా ఘనంగా పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరి నాగయ్య, వేమూరి విద్యాసాగర్ ,లైటింగ్ ప్రసాద్ తదితరులున్నారు.

గ్రంథాలయ చైర్మెన్ పదవికి తీవ్ర పోటీ

- ఆదినాయకుల వరం కోసం ఎదురుచూపులు
- తీవ్రంగా పోటీ పడుతున్న ఆశావహులు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ పదవి కోసం కాంగ్రెస్‌లో పోటీ తీవ్రమైంది. ఈ పదవి కోసం పలువురు నాయకులు తమ అవకాశాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య ఈ పోటీ స్థానిక రాజకీయాల్లో ప్రముఖంగా మారింది. ఈ పదవి ప్రజలకు పుస్తక ప్రేమను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఇస్తుంది. కాబట్టి రాజకీయంగా కూడా ఈ పోజిషన్‌కి మంచి ప్రాధాన్యత ఉంది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత పార్టీ శ్రేణుల్లో అధికార వర్గం పట్ల ఆశలు పెరిగాయి. జిల్లాలో కాంగ్రెస్ పట్ల ప్రజలు విశ్వాసం చూపినందుకు, పార్టీలోని నాయకులు ఈ విజయాన్ని తమ రాజకీయ ప్రగతికి ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలో కీలకమైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి కోసం పలువురు కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారు. ఇటీవలే ప్రభుత్వం రాష్ట్రంలో పలు జిల్లాలకు గ్రంథాలయలకు జిల్లా చైర్మెన్‌లను ప్రకటించిన విషయం తెల్సిందే. కాగా సూర్యాపేట జిల్లా ప్రకటన వెలువడక పోవడంతో చైర్మెన్ పదవి కోసం ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.



చైర్మన్ పదవి కోసం తీవ్ర పోటీ...

చైర్మెన్ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉండగా, జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, తుంగతుర్తి నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నేతలలో సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, కీసర సంతోష్ రెడ్డి, శనగాని రాంబాబు గౌడ్, వంగవీటి రామారావు, నాగన్న, గాదర బోయిన లింగయ్య తదితరులు ఈ పదవిని అందుకోవాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చైర్మన్ పదవిని రాజకీయంగా ప్రాధాన్యత ఉన్న హోదాగా పరిగణిస్తున్న వీరు, స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతును పొందడానికి యత్నిస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా నియమితులయ్యే వ్యక్తి, స్థానిక రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. చైర్మన్ పదవి సాధించే వ్యూహంలో వారికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేలు పద్మావతి, మందుల సామెల్‌తో పాటు మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి లతో ఉన్న సమీప సంబంధాలు, పార్టీకి చేసిన కృషి వంటి అంశాలు కీలకంగా మారే అవకాశం ఉంది. అటు చైర్మన్ స్థానంలో ప్రజలకు సేవ చేయాలనే దృక్కోణంతో పాటు, రాజకీయ భవిష్యత్తు కోసం ఈ పోటీ పందెంగా మారింది. దీంతో పదవి కోసం మరింత మంది ఆశావహులు పెరిగే అవకాశం ఉంది.

గ్రంథాలయ సంస్థ ప్రాధాన్యం..

సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచడానికి, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడానికి గ్రంథాలయ సంస్థలు కీలకమైన పాత్ర పోషిస్తాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పదవి ఒక ప్రతిష్టాత్మకమైన హోదాగా ఉంటుంది. ఈ హెూదా ద్వారా సంబంధిత వ్యక్తికి సమాజంలో పుస్తక సంస్కృతిని పెంపొందించడానికి సాక్షాత్కార బోధన చేసే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, ప్రభుత్వ నిధులను సరైన విధంగా వినియోగించి, పుస్తకాల భవిష్యత్తును మెరుగుపర్చడం, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల గ్రంథాలయాలను అభివృద్ధి చేయడం వంటి కీలక బాధ్యతలు కూడా ఉంటాయి.

రాజకీయ పరిస్థితులు...

చైర్మెన్ పదవి ఒక సామాజిక సాంస్కృతిక బాధ్యత మాత్రమే కాకుండా, రాజకీయంగా కూడా కీలకంగా మారింది. ఈ హెూదా ద్వారా తమ సమాజంలో పార్టీలో స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు దశాబ్దాలుగా పార్టీలో కృషి చేస్తున్నా. యువ నాయకులకు ఈ సారి అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయంతో కొత్త రక్తం సమిష్టిగా పనిచేస్తుందని భావిస్తున్నారు. తమ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ స్థిరత్వాన్ని చాటుకోవడానికి అనేక రకాల ప్రచారాలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ తీవ్ర పోటీకి సంబంధించి పార్టీ అధిష్ఠానం త్వరలో నిర్ణయం తీసుకోనుంది.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరడుదామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని దూపాడ్ గ్రామంలో బుధవారం నిర్వహించిన పార్టీ బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ధరలను అదుపు చేయకుండా ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గం అన్నారు. కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు లాభాలు వేయడం భావ్యం కాదన్నారు. ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన కూడ ధరలను నియంత్రించే ఆలోచన నరేంద్ర మోడి చేయడం లేదన్నారు. మోడీకి ప్రజల కంటే [illegible] కంపెనీలంటేనే ప్రేమ ఎక్కువైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరల పెంపునకు నిరసనగా నేటి నుండి ఈ నెల 28 వరకు కార్యక్రమాలు చేపడతామని నెమ్మాది తెలిపారు. ఈ నెల 26న మండలంలోని లింగాల గ్రామంలో జరుగు సీపీఐ(ఎం) ఎనిమిదవ మండల మహాసభల జయప్రదానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని నెమ్మాది కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుంజ వెంకటేశ్వర్లు, ఇరుగు రమేష్, కొండమీద రాములు, శ్రీకాంత్, మాతంగి వేంకన్న, సుమీల తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డే: ఎస్పీ

నవతెలంగాణ-సూర్యాపేట



సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఈనెల 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ ఈనెల 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే జరుపనున్నామని తెలిపారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగంపై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అత్యవసర సమయంలో బాధితులకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం సేకరిస్తామని, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని వివరించారు. సినిమా థియేటర్స్ నందు పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఉంటాయన్నారు. మొదటి విభాగంలో 12వ తరగతి విద్యార్థుల వరకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశంపై, రెండోవ విభాగంలో డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాల పై వ్యాస రచన పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. రెండు విభాగాల్లో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. ఆ వ్యాసాలను సంబంధిత జిల్లా పోలీసు అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.

లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు....

పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తక్కువ విడిది గల షార్ట్ ఫిల్మ్, రీసెంట్ ఫొటోలు, ఆర్టికల్ లపై కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫొటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ప్రజల సంబంధాల అధికారికి ఈ నెల 27వ తేదీలోగా అందించాలని వివరాలకు 7013923377 ను సంప్రదించాలని కోరారు.పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

అంతర్గత రహదారులకు మహర్దశ

- 37.60 కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్
- రూ.40 కోట్ల నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గల పరిధిలోని గ్రామాలలో అంతర్గత రహదారులకు మహర్దశ పట్టింది. దశాబ్దకాలంగా కనీసం మరమ్మతులకు కుడా నోచుకోని ప్రాంతాల్లో కొత్తగా రోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఉపక్రమించారు. ఆ రెండు నియోజకవర్గాలలో జరుగుతున్న అభివృద్ధి పై మరోసారి మంత్రి తనదైన ముద్ర వేసుకున్నారు. ఏకంగా రూ.40 కోట్ల నిధులను మంజూరు చేయిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేయించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి చేపట్టిన నూతన రహదారుల నిర్మాణంలో భాగంగా జీఓ నెంబర్ 593(11/10/2024) విడుదలైన ఉత్తర్వులలో ఆ రెండు నియోజకవర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాలలో 37.60 కిలోమీటర్ల నూతన రహదారుల నిర్మాణాలు చేపట్టనున్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గానికి రూ. 25 కోట్ల నిధులు మంజూరు కాగా ఉత్తమ్ పద్మావతీ ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ నియోజకవర్గానికి రూ. 15 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో 23.90 కిలోమీటర్లు మేర అంతర్గత రహదారులు నిర్మించనున్నారు. నియోజకవర్గ పరిధిలోని గడ్డిపల్లి బరెల్ గ్రౌండ్ నుండి బొలిశెట్టి గూడెం మీదుగా కొనాయిగూడెం వరకు 7 కిలోమీటర్ల దూరం నిర్మించనున్న బిటి రోడ్‌కు రూ.7.20 కోట్లు,గరిడేపల్లి నుండి సీతారాంతండా వరకు 5 కిలోమీటర్లకు గాను రూ.5.10 కోట్లు, నెరేడుచర్ల మండలం దిర్శించర్ల నుండి ముత్యాలమ్మ కుంట మీదుగా చిట్టివారిగూడెం వరకు 2.90 కిలో మీటర్లకు గాను రూ.3.20 కోట్లు, మఠం పల్లి మండలం కామాక్షికుంట తండా నుండి చెన్నాయిపాలెం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ.2.20 కోట్లు, అదే మండలం బక్కమంతులగూడెం నుండి అల్లిపురం వరకు 3 కిలో మీటర్లకు గాను రూ.3.10 కోట్లు,చౌటపల్లి మండలం అల్లిపురం వరకు 4 కిలోమీటర్లకు గాను రూ.4.20 కోట్లు మంజూరు అయినట్లు మంత్రి పేర్కొన్నారు.అదే విదంగా కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలం నాయకుగూడెం నుండి విబలాపురం వరకు 3.20 కిలో మీటర్లకు గాను రూ.3.50 కోట్లు, అదే మండలం అన్నారిగూడెం మఱ్ఱి చెట్టు నుండి కరక్కాయలగూడెం వరకు 2 కిలోమీటర్ల దూరానికి గాను రూ.2.30 కోట్లు, నడిగూడెం మండలం వల్లాపురం నుండి కేశవాపురం వరకు 2 కిలోమీటర్లకు గాను రూ.2.00 కోట్లు, నారాయణపురం నుండి కే.ఆర్.సి పురం వరకు 3.40 కిలోమీటర్లకు గాను రూ.3.20 కోట్లు, మోతె మండలం నామావరం నుండి సీతానగరం వరకు 4 కిలో మీటర్ల దూరానికి గాను రూ.4.00 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ వెల్లడించారు.ఇటీవల కురిసిన భారీ నుండి అతి భారీ వర్షాలకు అంతంత మంత్రాంగ ఉన్న గ్రామీణ అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిన్న నేపద్యంలో స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు సంయుక్తంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ దృష్టికి తీసుక రాగా స్పందించిన మంత్రి తనదైన శైలిలో యుద్ధ ప్రాతిపదికన అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహించి అంచానలు రూపొందించి నిధులు మంజూరు చేయించారు.రెండు నియోజకవర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల అంతర్గత రహదారుల నిర్మాణాలకు మంత్రి నిధులు మంజూరు చేయించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు



- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పత్తి కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ నందు జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికల కొలతలు, పోలీస్, రవాణా, జిన్నింగ్ మిల్లుల యజమాలతో పాటు సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పత్తి క్వింటాలకు సీసీఐ కనీస మద్దతు ధర రూ.7,521 గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సమాచారం మేరకు జిల్లాలో 78 వేల ఎకరాలలో పత్తి సేకరణకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో 6 జిన్నింగ్ మిల్ కేంద్రాలలో పత్తి కొనుగోలు చేస్తారని తెలిపారు. సిసిఐ అధికారులు అని ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసే వద్ద త్రాగునీరు థాంక్యూ ఏర్పాటు చేయాలన్నారు ,చివరి కేజీ వరకు పత్తి కొనుగోలు చేస్తామని తెలిపారు. ఫైర్ ఆఫీసర్స్ మిల్లులను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీస్ అధికారులు అన్నిచోట్ల బందోబస్తు నిర్వహించాలని అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేటట్లుగా చూడాలన్నారు .మిల్లు యజమానులు హమాలీల సమస్య లేకుండా చూడాలని తెలిపారు. పత్తి కొనుగోలు చేసిన మూడు రోజులలో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఉత్పాన్నమైన టోల్ ఫ్రీ నెంబర్ 6281492368 కు ఫోన్ చేయాలని కలెక్టర్ తేజస్ సూచించారు. లీగల్ మెట్రాలజీ అధికారులు జిన్నింగ్ మిల్లుల వద్ద తూకం కచ్చితంగా ఉండేలా చూడాలని, ఎలక్ట్రానిక్ తూకం స్కేల్ ని కూడా తనిఖీ చేయాలని, గిన్నింగ్ మిల్లుల వద్ద కంప్యూటర్లు, ప్రింటర్లు, వెబ్ కెమెరాలు, తూనికలు, ఫింగర్ ప్రింటర్స్ స్కానర్లు, ఇంటర్నెట్ సదుపాయం, ఏఎంసీ కార్యదర్శులు పరిశీలించిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, సూర్యాపేట మార్కెటింగ్ అధికారి ఆర్ సంతోష్ కుమార్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జానయ్య, వీద్యుత్ శాఖ అధికారి ఉదయ భాస్కర్, డిఐసి జనరల్ మేనేజర్ జే సీతారాం, ఆర్టిఓ జి సురేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారులు కే శ్రీధర్, డి శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి, జిన్నింగ్ మిల్లు యజమానులు ఆరు రామన్ సిహెచ్ లక్ష్మీనారాయణ ఉదయ్ కుమార్ కే సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు మార్క్సిజమే మార్గం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రపంచ మానవాళి మనుగడకు మార్క్సిజం తప్పా మరో సిద్ధాంతం లేదని దోపిడీ రాజ్యం అంతం అయి కష్ట జీవుల రాజ్యం రావాలని సమసమాజం కోసం ప్రతి కమ్యునిస్టు కార్యకర్త పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. బుధవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామ సీపీఐ(ఎం) శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. నూటికి తొంభై మంది కష్ట జీవుల శ్రమ ను కొద్ది మంది కార్పోరేట్ గుత్తా పెట్టుబడి దారులు దోచుకుంటున్నారని ప్రకృతి వనరులను జాతి సంపద ను ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం కట్టబెట్టుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని, రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు పురుగుజ్జ వెంకటయ్య జెండా ఆవిష్కరణ చేయగా సభకు పోరేల్ల సోమయ్య అధ్యక్షత వహించగా మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, గ్రామశాఖ సభ్యులు నాగులగాని వెంకన్న,చిత్తలూరి బిక్షం తిపిరాల సోమయ్య,బండారి సోమయ్య, వేల్పుల ఉప్పలయ్య, ఓడపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం పోతరాజు వెంకటయ్య శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వ్యక్తి అదృశ్యం.. భార్యపైనే అనుమానం !

- తమ కొడుకు బతికున్నాడో.. హతమయ్యాడో అంటూ తల్లిదండ్రుల ఆవేదన

నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామానికి చెందిన అంబటి యల్లయ్య(45) అనే వ్యక్తి 10 రోజులుగా అదృశ్యమయ్యాడు. అయితే యల్లయ్య తల్లిదండ్రులు తమ కొడుకు అదృశ్యానికి కారణం కోడలే అని ఆరోపిస్తూ బుధవారం వారి ఇంటి ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ కోడలు అంబటి సైదమ్మ గ్రామంలోని ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని గత పది సంవత్సరాలుగా తమ కుమారుడిని వేధిస్తోందని, గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ పెట్టి తీరు మార్చుకోవాలని హెచ్చరించినా వినకుండా ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. ఈ నెల 6న మా కోడలు సైదమ్మ యల్లయ్యను వెంటబెట్టుకొని సూర్యాపేటలోని ఓ బ్యాంకులో వ్యవసాయ రుణం రూ.లక్షన్నర తీసుకోని తన ప్రియుడితో కలిసి తన కుమారున్ని హతమార్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎవరూ పట్టించుకోవట్లేదని అన్నారు. తమ కుమారుడు చనిపోయాడో బతికున్నాడో తెలియట్లేదని తక్షణమే విచారణ చేపట్టి వివరాలు వెల్లడించాలని గ్రామస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల వాళ్లతో పాటు బంధువుల ఇండ్లలో వెతికినప్పటికీ తన కుమారుడి ఆచూకీ దొరకడం లేదని సుగుణమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక టీంతో విచారణ చేపిస్తున్నామని అన్నారు. సైదమ్మను విచారించి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. యల్లయ్యకు మతిస్థిమితం సరిగా లేదని తెలిసిందని తొందర్లోనే అతని ఆచూకీ తెలియజేస్తామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు పాఠశాలలను కేటాయించినట్లు మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి బుధవారం తన కార్యాలయంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల డీఎస్సీ 2024లో ఉద్యోగాలకు ఎంపికైన మండలంలోని ముగ్గురు ఉపాధ్యాయినీలకు శాంతినగర్, బూరుగుల తండా, సోమవారం, ప్రాథమిక పాఠశాల లను కేటాయించినట్లు తెలిపారు. అంతేకాకుండా బదిలీలలో భాగంగా మరో నలుగురు ఉపాధ్యాయులు మండలానికి వచ్చినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

7క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీందర్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి రమణ భర్త శ్రీను మాచర్ల గ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ప్రస్తుత నివాసం తాళ్లగడ్డ, మిర్యాలగూడ అను అమె నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో లబ్ధిదారుల నుండి పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, మిర్యాలగూడకూ చెందిన పర్వతం శీను కు అమ్ముతూ ఉంటుందని, ఇట్టి నమ్మదగిన సమాచారం మేరకు ఆమె మేడారం గ్రామంలో ఇంటిలో దాచిన 7 క్వింటాల పీడీఎస్ బియ్యాన్ని పట్టుబడి చేసి స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

తుఫాను హెచ్చరిక కారణంగా మార్కెట్‌కు సెలవు

నవతెలంగాణ-తిరుమలగిరి

సమస్త రైతు సోదరులకు,వ్యాపారస్తులకు, గుమస్తాలకు, దడువాయిలకు మరియు కార్మికులకు వాతావరణం తుఫాను హెచ్చరిక సందర్భంగా బుధవారం మార్కెట్ యార్డ్‌కు అత్యధికంగా ధాన్యం వచ్చినందున ధాన్యం ఎగుమతుల దృష్ట్యా వ్యాపారస్తుల కోరిక మేరకు తేదీ:17-10-2024 అనగా గురువారం రోజున మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించైనదని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. కావున ఈ విషయాన్ని సమస్త రైతు సోదరులకు తెలియపరచగలరని ఈ సెలవు రోజులో మార్కెట్ గేటు తీయబడదని తెలిపారు.

సీపీఐ(ఎం) నాయకులు హుస్సేన్ మృతి

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు పులుసు హుస్సేన్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. బుధవారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మృతని మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల నాయకులు బొజ్జ శ్రీను, కూసు సైదులు, సామ సురేందర్‌రెడ్డి, బత్తుల తిరుమలేష్ , తొట్లా లింగయ్య, గునిగంటి లింగయ్య, ఎర్ర ఉప్పల్ రెడ్డి, పులుసు జనార్ధన్, ఉప్పల మల్లయ్య పులుసు లింగయ్య, బొలగాని జగతయ్య, దగ్గుల రామచంద్రు, తొట్ల సత్తయ్య, బత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా దొరకుంట వెళ్లే రహదారి

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని ద్వారకుంట వెళ్లే రహదారి వరదలకు దెబ్బతినడంతో ప్రమాదకరంగా మారింది. గత 50 రోజుల క్రితం వచ్చిన వరదలకు 65 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న సర్వీస్ రోడ్డు కొంతమేర కొట్టుక పోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ద్వారకుంట చెరువు అలుగు నీరు పోవడానికి 65 నెంబర్ జాతీయ రహదారి క్రింద నుండి వాగు ప్రవహిస్తుంది. దీంతో గతంలో వచ్చిన వరదల కారణంగా సర్వీసు రోడ్డు కొంతమేర కొట్టుకుపోయింది.ముఖ్యంగా గ్రామస్తులు కోదాడ నుండి గ్రామంలోకి రావడానికి ఇదే ప్రధాన మార్గం కావడంతో రహదారిపై రద్దీ ఎక్కువగానే ఉంటుంది. అంతేకాకుండా పశువుల కాపర్లు పశువులను మేపడానికి పోలాలకు వెళుతూ ఉంటారు. ఆదమరిస్తే ఇంతే సంగతి అని గ్రామస్తులు వాపోతున్నారు. వరదలు వచ్చి 50 రోజులు పైగా గడుస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్డు కొంతమేరకు కొట్టుక పోయినా అక్కడ ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదని పలువురు వాపోతున్నారు. కొత్తవారు గ్రామంలోకి వాహనాలతో అతివేగంగా వస్తే ప్రమాదానికి కచ్చితంగా గురవుతారని తెలుపుతున్నారు. రాత్రి వేళల్లో కరెంటు పోయినప్పుడు ఈ రహదారి గుండా పోతే పరిస్థితి ఏంటి అని కచ్చితంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని గ్రామస్తులు తెలుపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని పునరుద్ధరించాలి అని కోరుతున్నారు.

చదివిన బడిలోనే విద్యా బోధన చేస్తున్న బాల్యమిత్రులు

నవతెలంగాణ-తుంగతుర్తి

వాళ్ళిద్దరూ బాల్య మిత్రులు అక్కడే చదివారు అక్కడే ఆడారు పాడారు చివరకు తాము చదివిన జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరి విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల కేంద్రానికి చెందిన గుజ్జ భాస్కర్,బండరామారం గ్రామానికి చెందిన ఆకారం రవికుమార్ బాల్యమిత్రులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదివారు. 1996 డీఎస్సీలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయి పాఠశాలలో చేరి విద్య బోధన చేస్తున్నారు. అనంతరం భాస్కర్ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) పదోన్నతి పై జిల్లా పరిషత్ పాఠశాలలో చేరారు. రవికుమార్ ఇటీవల పదోన్నతిలో భాగంగా (ఇంగ్లీష్) స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పై తుంగతుర్తి లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇద్దరము బాల్య స్నేహితులమని ఒకే బెంచ్ లో కూర్చునే వారమని తాము చదివిన స్కూల్లోనే ఉపాధ్యాయులుగా పనిచేయడం మా ఇద్దరికీ సంతోషంగా ఉందన్నారు. చదువును తాను ఎప్పుడు నిర్లక్ష్యం చేయలేదని ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని అనంతరం చదివే వారమని అన్నారు.ఉపాధ్యాయులు చేసిన కృషి వల్లే తాము ఈ స్థితిలో ఉన్నామని అందుకు ఉపాధ్యాయులు చేసిన బోధన తామెప్పుడూ మరువబోమని అన్నారు.

విద్యార్థులు మత్తుకు బానిసలు కావొద్దు: ఎస్సై

నవతెలంగాణ-అర్వపల్లి

విద్యార్థుల విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని ఎస్సై బాలకృష్ణ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థుల తో మాట్లాడారు. రోజువారీగా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల బోధించే విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అమ్మ ఆదర్శ పాఠశాలల యమ్‌బి రికార్డు నమోదు పనులు, భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణపై మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే సమీక్ష నిర్వహించారు. బుధవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలసి సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పూర్తి అయిన పనులకు సంబంధించిన యమ్ బి రికార్డులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూముల లే అవుట్ క్రమబద్ధీకరణ సర్వే ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా యల్ ఆర్ ఎస్ ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ప్రణాళిక అధికారి శోభా రాణి, వివిధ మండలాల మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ



అక్టోబర్ 21, 22 ,23వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే ఐద్వా తెలంగాణ నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మహాసభల ఈ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని 21 న జరిగే భారీ బహిరంగ సభకు ఐద్వా జాతీయ నాయకురాలు మాజీ పార్లమెంటు సభ్యురాలు బృందాకరత్ హాజరవుతున్నారని తెలిపారు. బహిరంగసభను విజయవంతం చేయడం కోసం అధిక సంఖ్యలో మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి ,ఐద్వా నాయకురాలు సునీత, పద్మ అంజలి, పుష్ప, కరుణ ,మంగ పాల్గొన్నారు.

డిసెంబర్ 30న ఓటర్ల తుది జాబితా

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిలకు సంబంధించి వచ్చే డిసెంబరు 30న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గం ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గం ఎన్నికలకు సంబంధించి రివిజన్ షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే నవంబరు 6 వ తేదీ ఫారమ్ 19 దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీ అని తెలిపారు. నవంబరు 23వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, వీటిపై మార్పులు, తొలగింపులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులు నవంబరు 23 నుండి డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందని, వచ్చే డిసెంబరు 25 న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, డిసెంబరు 30 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భువనగిరి, చౌటుప్పల్ డివిజన్ లకు సంబంధించి ఇప్పటి వరకు 16 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. భువనగిరి డివిజన్ లో 12



పోలింగ్ కేంద్రాలు, చౌటుప్పల్ డివిజన్‌లో 5 పోలింగ్ కేంద్రాలతో మండలానికి ఒక్కటి చొప్పున మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్ కుమార్, రత్నపురం బలరాం లు పాల్గొన్నారు.

తుది ఓటర్ జాబితా జనవరి 6న ప్రచురణ..

ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచూరించడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులు కోసం ఈ నెల 29 నుండి వచ్చే నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే డిసెంబరు 24న మార్పులు తొలగింపులు దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచూరించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దారు, ఆర్డీఓ కార్యాలయాలలో, ఓటరు నమోదు అధికారి కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, http://voters.eci.gov.in ఆన్లైన్ ద్వారా అంతేకాకుండా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం గత సెప్టెంబర్ 20వ తేదీ నాటికి మొత్తం 13,391 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వీటిలో 8605 ఆమోదించబడ్డాయని, 2407 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, మిగిలిన 2377 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని, వారి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్ కుమార్, రత్నపురం బలరాం లు పాల్గొన్నారు.

సత్వరమే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. మంగళవారం పోచంపల్లి మండల కార్యదర్శివర్గ సమావేశం ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించగా.. సమావేశంలో కొండమడుగు నరసింహ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొలువలను చేయాలని వారు అన్నారు ఇప్పటికే రైతులు వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్ యార్డులో వర్షాలు వస్తుండడంతో మార్కెట్ యార్డులో పోసిన తడిసి రైతు నష్టపోయే అవకాశం ఉందని గతంలోనే వర్షాలు పడి ధాన్యం తడవడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మాది రైతు ప్రభుత్వం అని అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు సన్న ధాన్యానికి మాత్రమే 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదని దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని రైతు పండించిన ప్రతి గింజ వరి దొడ్డు ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండా ధాన్యం కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు కోత విధించకుండా సరైన ధరను ఇస్తూ క్వింటాలుకు ధాన్యాన్ని ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు వీరితోపాటు సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నేడు సీఎం కప్-2024 క్రీడాజ్యోతి ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. ఉదయం 8 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి భువనగిరి ఫోర్ట్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

విద్యుత్ శాఖ ఏడీఈ, ఏఈలకు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట విద్యుత్ శాఖ సబ్ డివిజన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఏడిఈ కట్ట శ్రీకాంత్, సెక్షన్ ఏఈ కోటేశ్వర్‌రావులను వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు బుధవారం సాధనంగా ఆహ్వానించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ, 1104 యూనియన్, టిఆర్వి కేఎస్ నాయకులు అల్లె రమేష్, గంగుల సోమేశ్వర్ రెడ్డి, చింతపల్లి సూర్యనారాయణ, ముత్యాల బిక్షపతి, నరసింహ, లక్ష్మీ నరసింహ, వెంకటేశ్వర్లు, ఏం నటరాజ్, ఎస్ జే పి. సైదులు, చాంద్, దేశపాక అశోక్, కొమ్ము సైదులు, పబ్బు కృష్ణ, నల్ల రాములు, పి వేణు, అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నేత, హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె చాంద్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదవాలని, చదువే తరగాని ఆస్తిని ఆయన తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో గ్రామానికి చెందిన వనం చక్రపాణి అనారోగ్య కారణంతో బుధవారం మృతి చెందడంతో ఆయన భౌతికకాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇడం శ్రీనివాస్ చక్రపాణి భౌతికకాయంపై పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో వనం కిష్టయ్య, కోడి పాండు నాథ్, వనం రవీందర్, వనం సిద్దేశ్వర్, వనం చిన్న శంకరయ్య, అంతటి మల్లేశం గౌడ్, ఇప్ప పాండురంగారెడ్డి, జిల్లా శ్రీనివాస్, జెల్లా యాదగిరి, మండల ఉపాధ్యక్షులు గంజి రంగయ్య పద్మశాలి సంఘం మాజీ సహాయ కార్యదర్శి పున్న వెంకటేశం, అర్చనపల్లి అంబదాస్, గుంజే సత్తయ్య పాల్గొన్నారు.

మహరాష్ట్రలో ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు అహర్నిశలు కృషి చేయాలని చంద్రపూర్ లోక్ సభ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం మహారాష్ట్ర లోని చంద్రాపూర్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలో గల ఆర్నీ, వాణి, వరోరా (భద్రావతి) అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ స్థాయి కార్యకర్తలు ఆఫీస్ బేరర్ల సమావేశం వరోరా నియోజకవర్గం కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీ ప్రతిభ దనోర్కర్, మాజీ ఎమ్మెల్యే వామన్ రావు కసావర్ పాల్గొన్నారు.

ప్రయివేటు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు అక్టోబర్ 18వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్ మాధవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జియో కంపెనీ వారు 30 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండల పరిధిలో పనిచేసే గ్రామ మంచినీటి సహయకులకు నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని అడవి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీడీవో సమావేశం మందిరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీసీఈఓ ఎస్ శోభారాణి హాజరై, మాట్లాడారు. గ్రామస్థాయిలో పనిచేసే మంచినీటి సహాయకులకు పరిశుభ్రమైన వాటర్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. నీటి సరఫరా, సమస్యలు తలెత్తినప్పుడు ఎలా వ్యవహరించాలి, ముఖ్యంగా గ్రామస్థాయిలో ఓపెన్ కులాయిల పట్ల ఈ విధంగా వ్యవహరించాలనేది చర్చించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ కరుణాకర్, క్వాలిటీ డిపార్ట్‌మెంట్ డి ఈ బాలమణి, భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గుండీ రావు, శ్రీలత, శ్వేత, అభిలాష్, పవన్, మండల పంచాయతీ అధికారి దినాకర్, అన్ని గ్రామ పంచాయతీల వాటర్ మ్యాన్, కారోబార్లు పాల్గొన్నారు.

సిమెంట్ కంపెనీతో చేనేతకు ముప్పు

- పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్



నవతెలంగాణ-రామన్నపేట

రైల్వే స్టేషన్‌కు ఆనుకొని ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీ ఏర్పాటు చేయబోతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేత పరిశ్రమకు ముప్పు తప్పదని పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి ఆందోళన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలోని గేట్ బుధవారం పద్మశాలి సంఘం, చేనేత కార్మిక సంఘం, చేనేత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఆరాధకరమైన వాతావరణం ఉంటుందని, రామన్నపేట, బోగారం, ఇంద్రపాలనగరం, వెల్లంకి, సిరిపురం, జనంపల్లి గ్రామాలలో చేనేత వృత్తి చేసుకొని జీవనం సాగించేవారు అధికంగా ఉన్నారన్నారు. నూలుకు రంగులద్ది, అలుగుచాపడం, ఆరబెట్టడం తదితర పనులన్నీ ఆరుబయటే చేస్తారని, సిమెంటు దుమ్ము గాలిలో లేచి వచ్చి వాటిపై పడితే, వస్త్రం నాణ్యత లోపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్యాలు కూడా దెబ్బతింటాయని కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని వారన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే ఈ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పుటకు అనుమతి వద్దని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎట్టి పరిస్థితులలో ఈ పరిశ్రమను నెలకొల్పకుండా అడ్డుకుంటామని, ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ వేదికకు తరలివచ్చి ముక్తకంఠంతో ముక్తకంఠంతో వ్యతిరేకిస్తామని వారన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, పద్మశాలి సంఘం నాయకులు జెల్లా శ్రీనివాస్, కైరంకొండ నాగభూషణం, పున్న వెంకటేశం, జెల్లా వెంకటేష్, గంజి చంద్రయ్య మహేశ్వరం అశోక్, గంజి అశోక్, చలమల్ల రమేష్, అఖిలపక్ష నాయకులు, పర్యావరణ పరిరక్షణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ప్రజా సమస్యలపై పోరాడేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామంలో గంగాదేవి బిక్షపతి, గుండు లింగస్వామి ప్రత్యక్షతన నిర్వహించిన అ పార్టీ 12వ గ్రామ మహాసభలు ఆయన మాట్లాడారు.దేశంలో పెట్టుబడిదారి, మతోన్మాద పెట్టుబడిదారీ విధానం కలిగిన పార్టీ లు ప్రజల సమస్యలను పట్టించుకోమన్నారు.పెట్టిన పెట్టుబడికి లాభాలు తెచ్చుకునేందుకు ఎన్ని రంగులైన ఎన్ని జెండాలైనా మారుస్తారన్నారు .అవకాశవాద రాజకీయాలు చేస్తూ ప్రజలను ఏ పూటకాపూటకు కొత్త కొత్త వాగ్దానాలు చేస్తూ మోసం చేస్తూ అధికారంలోకి వస్తున్నాయన్నారు.ప్రజల సమస్యల పై నిరంతరం పనిచేస్తూ అనేక త్యాగాలు చేసి అమరవీరుల స్ఫూర్తితో నిలబడ్డ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలన్నారు. బిజెపి మతోన్మాద ఎజెండాతో దేశభక్తి ముసుగులో కార్పొరేట్ రాజకీయాలు చేస్తున్నదన్నారు. మతోన్మాదం కార్పొరేట్ విధానం బిజెపికి రెండు కళ్ళ లాంటివన్నారు. దేశ సంపదను దేశభక్తి పేరుతో కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నదన్నారు. మతోన్మాద విధానాలను తిప్పుకొట్టాల్సిన బాధ్యత కమ్యూనిస్టుల పై ఉందన్నారు..అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా రేషన్ షాపు ఏర్పాటు చేయాలని,అల్లందేవి చెరువు నుండి గొల్లగూడెం మీదుగా ఆరెగూడెం వరకు రోడ్డు మంజూరు చేయాలని అల్లందేవి చెరువు నుండి నాగంవారిగూడెం మీదుగా చేరిగూడెం వరకు రోడ్డు మంజూరు చేయాలని మహాసభ తీర్మానం చేసింది. ఈ మహాసభలో మండల కమిటీ సభ్యులు జనగల నరసింహ,దోనూరు నిర్మల, ఉప్పలపల్లి బాలకృష్ణ, గుండు జంగయ్య, సుర్వి రామాంజనేయ,బద్దం జనార్దన్ రెడ్డి, పిఎన్ఎం కళాకారుడు గుండు నరసింహ, దశరథ, చెరుగోని మారయ్య, గుండు లింగస్వామి,గుండు సుధాకర్,గంగాదేవి పుష్పమ్మ,జేనగల పద్మమ్మ సురివి వెంకటేశు,గుత్తా రాజేందర్ రెడ్డి,బి ఇస్తారి, మేకల రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిర్లక్ష్యం.. ప్రయాణికులకు ఇబ్బందులు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలోని పొట్టిమర్రి వాగు వద్ద సంవత్సరం క్రితమే మాజీ ఆలేరు శాస సభ్యులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో రూ. 4 కోట్ల 50 లక్షలతో బ్రిడ్జి మంజూరు చేసారని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఆ పనులను ప్రారంభించలేదని దానివలన గంధమల్ల నుండి వస్తున్న వరద ఉధృతంగా ప్రవహిస్తూ యాదగిరిగుట్ట నుండి కొమురవెల్లికి ఎంతో మంది భక్తులు రోజు ప్రయాణిస్తూ రాత్రి వేళల్లో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కనీసం ప్రయాణికుల భద్రత చర్యలను కూడా చేపట్ట లేకపోయారని విమర్శించారు. ఎంతో రద్దీగా ఉండే పొట్టి మర్రి బ్రిడ్జి నిర్మాణాన్ని వదిలిపెట్టి బేగంపేట రేణిగుంట మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నారని, ముందు పొట్టిమర్రి బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించి అక్కడ వేసిన ఇసుక కంకర ఐరన్ ను బేగంపేటకు తరలించినప్పుడు స్థానిక నాయకులు చోద్యం చూశారన్నారు. వాగు పక్క నుండి రఘునాథపురం గ్రామంలోకి వచ్చే కాలువ కోసం రూ.10 లక్షలతో బాక్స్ కల్వర్టు కూడా మంజూరు చేయడం జరిగిందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు ఆ చిన్న నిర్మాణాన్ని కూడా పూర్తి చేయలేదని, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే త్వరితగతిన కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తాత్కాలికంగా ప్రయాణికులు రాత్రి వేళల్లో ఇబ్బందులకు గురికాకుండా లైటింగ్, రేడియం ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణంలో ప్రభుత్వం ఇంకా అలసత్వం వహిస్తే ప్రతిపక్షాలు అందరం ఏకమై పొట్టిమర్రి వద్ద ధర్నా నిర్వహించాల్సి వస్తుందని పల్లె సంతోష్ హెచ్చరించారు.

ఆసరా పెన్షన్ మంజూరు చేయాలి

- భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్



నవతెలంగాణ-బొమ్మలరామారం

గత సంవత్సర కాలం నుండి వృద్ధులకు, వికలాంగులకు, వితంతు, ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు ఎలాంటి ఆసరా పెన్షన్ మంజూరు కాలేదని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సర కాలం నుండి ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న నిరుపేదల ఆశలు నిరాశ పరుస్తున్న ప్రభుత్వమని, కార్యాలయ చుట్టూ దరఖాస్తులకే పరిమితమైనారని అన్నారు. ప్రభుత్వం అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని 6 గ్యారంటీలో భాగంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూర వెంకటేశం, బీఆర్ఎస్ మండల నాయకులు సంద గళ్ళ పెద్దులు, అన్నారం గణేష్, పాండు నాయక్, నాయకులు పాల్గొన్నారు.

మండల 8వ మహాసభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-బీబీనగర్

మండల కేంద్రంలో నవంబర్ 1 నుండి నిర్వహించనున్న సీపీఐ(ఎం) మండల 8వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ప్రదానంగా మూసీజల కాలుష్యాన్ని అరికట్టాలని ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని అనేక పాదయాత్రలు పోరాటాలు నిర్వహించామని తెలిపారు. మండలంలో ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతి యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏయిమ్స్ లో అన్ని రకాల వైద్యం అందించాలని పోరాడమని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి ఇల్లు లేని పేదలకు పంచాలని పట్టణంలో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ నిర్మాణాన్ని ఆన్లైన్ విధానం చేపట్టాలని, రైతులు వ్యవసాయ కూలీలకు, కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఈ మండల మహాసభలో సందర్భంగా సమస్యల సమీక్షించుకొని రానున్న మూడు సంవత్సర కాలంలో మండల సమగ్ర అభివృద్ధి కోసం, మండల ప్రజ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కర్తవ్యాలను రూపొందించడానికి మహాసభలో చర్చించి రూపొందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, సయ్యద్ ఉమార్, పొట్ట యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీని పూర్తిచేసి సమస్య పరిష్కరించాలని వినతులు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారిగడ్డ విద్యాధికారి కార్యాలయం నుండి తంగడపల్లి రోడ్డుకు వెళ్లే దారిలో డ్రయినేజీ నిర్మాణ పనుల కోసం తవ్వి వదిలి పెట్టడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డ్రయినేజీ నిర్మాణ పనులు పూర్తిచేసి సమస్య పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాశ్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డిలకు వినతిపత్రాలు అందజేశారు. బంగారిగడ్డ నుండి తంగడపల్లి రోడ్డు వరకు సుమారు 250 మీటర్ల దూరంలో డ్రయినేజీ పనులు ప్రారంభించి, పూర్తిచేయకుండా వదిలి వేశారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమికోన్నత పాఠశాల, మండల విద్యాధికారి కార్యాలయం ఉండడంతో 700 మంది విద్యార్థులు, ప్రజలు ప్రతి రోజూ వెళ్తూ నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి, సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, బండారు విక్రమ్, అజేందర్, సందీప్, ప్రవీణ్, సాగర్, శివమణి పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామానికి చెందిన చామట్ల శ్రీనివాస్ ఐఎన్‌టీయుసీ మండల నూతన అధ్యక్షునిగా నియామకమయ్యారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎర్రగాని నాగన్నగౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్ శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో ఐఎన్‌టీయుసీ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానన్నారు. తన నియమకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు ఎస్.జీవన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్, చామకూర రాజయ్య, లగ్గోని వెంకటేశ్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

మూడో రోజు కొనసాగిన నిరసన



నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ప్రయివేట్ డిగ్రీ కళాశాలలైన గాయత్రి, మాతృశ్రీ, నలంద కళాశాలల యాజమాన్యం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం బుధవారం మూడో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక గాంధీ పార్కులోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయాలని పలువురు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.రాజశేఖర్, మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్‌రెడ్డి, గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండల కేంద్రంలో శివాలయం వీధిలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన , మహేశ్వరం రాధమ్మ కుటుంబమును పద్మశాలి చేయూత సభ్యులు బుధవారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి ,చిక్క శ్రావణ్ కుమార్, డాక్టర్ సి హెచ్ వెంకటయ్య, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

'మేలు రకం వంగడాలతో అధిక దిగుబడులు'

నవతెలంగాణ-కేతపల్లి

రైతులు పత్తి సాగులో మేలు రకం వంగడాలను ఎన్నుకొని సాగు చేసినట్లయితే అధిగ దిగబడులు పొందవచ్చని నూజివీడు సీడ్స్ మేనేజర్ చెవుగోని నాగయ్య అన్నారు. బుధవారం కేతేపల్లి మండలంలోని బండ పాలెం గ్రామంలో చెవుగోని మహేష్ రైతు పత్తి చేనులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ నూజివీడు నవనీత్ అనే పత్తి రకం వంగడాలకు చీడపీడలను తట్టుకొని, తొందరగా కాపుకు వస్తుందని చెప్పారు. నూజివీడు నవనీత్ పత్తి రకంతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో బండపాలెం గ్రామ మాజీ ఉప సర్పంచ్ చాపల బిక్షం రెడ్డి, రైతులు పెండ్యాల సుధాకర్‌రావు, గణేష్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు రైతులు కొండకింది గూడెం బండపాలెం కొర్లపాడు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులపై విచారణ

నవతెలంగాణ-చండూరు

చండూరు గ్రామపంచాయతీ సంబంధించిన రికార్డులు మాయమైన ఘటనపై.. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విచారణ జరిగింది ముగ్గురు. పంచాయతీ కార్యదర్శులను పూర్తి ఆధారాలతో విచారణకు హాజరు కావాలని డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించగా.. అనారోగ్యంతో ఒకరు విచారణ రాలేదు. మిగతా ఇద్దరు ఎలాంటి రికార్డులు లేకుండానే విచారణకు హాజరైన్నారు. దీనిపై డిఎల్ పిఓ కార్యదర్శులను ప్రశ్నించగా.. తమకు ముందు పనిచేసిన కార్యదర్శులు తమకు కేవలం బీరువా తాళం చెవి మాత్రమే ఇచ్చారన్నారు. ఎలాంటి రికార్డులు ఇవ్వలేదని చెప్పటంతో అధికారులు విస్తూపోయారు. కార్యదర్శులు లిఖిత పూర్వకంగా ఇచ్చిన వివరాలతో జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.



కాలువ చివరి భూములకు నీరందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

డీ40 కాలువ ద్వారా చివరి భూముల వరకు నీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం నాడు మాడ్గులపల్లి మండల కేంద్రములో సీపీఎం మండల సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీ 40 కాలువ ద్వారా సర్వారం,గుర్రప్పగూడెం,గణపతి వారి గూడెం,బొమ్మకల్లు గ్రామాల మీదుగా చివరి భూముల నీటిని అందించాలని డిమాండ్ చేశారు.చివరి వరకు నీటిని విడుదల చేయకపోవడం వల్ల రైతులకు తీవ్రంగా నష్టం చేకూరుతుందని తెలిపారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండి 3 నెలలు అవుతున్నా ఇప్పటివరకు నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేయకపోవడం పాలకులు,ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు.చివరి భూముల వరకు నీటిని అందించకపోతే రైతులను ఐక్యం చేసి సీపీఎం పార్టీ,రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్,మండల కమిటీ సభ్యులు బొమ్మకంటి అంజయ్య,తంగెళ్ళ నాగమణి,పఠాని శ్రీను,జూకూరి నాగయ్య ఊరుగొండ శ్రీను,గడగోజు వెంకటాచారి,ఐతగోని విష్ణు తదితరులు పాల్గొన్నారు.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/NO/MNL/NLG/ 255 Of 2024

Between:-
M/s.KAPIL CHITS (TELANGANA) PVT.LTD.Bhongir Branch, Repre sented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Ali Hussain, S/o.Akbar Hussain , Age about 36yrs, Occ:Business, R/o.H.No.1-1, Motakondur (V), Yadagirigutta (M), Yadadiribhongir (D)-508115.
2.Mohammad Rafiq, S/o.jhony, Age about 34yrs, Occ:office subordinate, R/o.H.No-1-5-144/1, Sanjeeva Nagar, Bhongir town, Yadadiribhongir (D)-508116.
3.Salman Ali, S/o.Mohammad Ali, Age about 29 yrs, Occ:Teacher, R/o.HNo.22-1-144,Chdargat, Hyderabad. -500024.
4.Mohammad Ali, S/o.Kaja Ali, Age about 55yrs, Occ:Watch Men, R/o. 1-3-349, Phanadinagar, Bhongir town, Yadadiribhongir (D)-508116.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series TBGT06J Ticket No.10 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No. 224/2018 and date on 27-08-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.9,755-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
FILE No. A.A/CF/NO/MNL/NLG/ 254 Of 2024

Between:-
M/s. KAPIL CHITS (TELANGANA) PVT.LTD.Bhongir Branch, Repre sented by its Legal Officer Sri M.Narsimha Raju, S/o.Pichaiah R/o.Nalgonda town and District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
1.Gaddam Kiran, S/o.Prabhakar Rao, Age about 46yrs,Occ:Teacher R/o. H.No.223,03rd Floor,Green Prak Colony,Saroor Nagar, Hyd-500035.
2.Gaddam Deepak Anand, S/o. Earnest Renold , Age about 37 yrs Occ:Agriculture Officer, R/o.H.No.3-2-88,Vidya Nagar Colony, Chunchu pally,Kothagudem, Bhadradri Kothagudem(D)-507101
3.Theetla Prasanna Sunil Raj, S/o. Baswa Raj, Age about 50yrs, Occ: Artisan Gr-II, R/o.H.No.3-2-30, Vidya Nagar Colony, Near Anjaneyaswamy Staute, Chuncu pally, Rena Function Hall, Kotha gudem, Bhadradri Kothagudem (D)-507101.
4.Penugonda Swarnalatha, D/o.John Sunder Rao, Age about 56yrs, Occ: Public Health Nurse, Plot No.102, Block No.A-3,Rajeev Swagurrvha, Diamand Towers, Nagaol, Hyath nagar, R.R.Dist. Hyd-500068.
5.Pravataneni Nirupama, D/o. Ganga dhara Tilak,Age about 39yrs, Occ:AR Programmer,(ITWing),Plot No.302, Plot No.24, Sree Nivasam, Near Gayathriplaza ,Shivaji Nagar, Mni konda, Puppalaguda, Hyd-500089.
6.Talari Prakash,S/o.Thyaga Raju, S/o.Age about 42yrs, Occ:Pvt Empolyee, R/o.H.No.10-01-117 Power House Basthi, Kosthagudem, Bhadradri Kothagudem(D)-507101.
7.Moses Shyam Kumar, S/o. Fedrick, Age about 39yrs, Occ: Pvt Empolyee, R/o.Plot No.5,Plot No. 67,Surya Enclave, Malani Co-Opertive Housing Socitay, Thirumalagiri, Secenderabad-500015.
8.Thomas Soumya ,D/o. Thomas, Age about 35yrs, Occ: Asst. Lecturer, R/o.B-223,03rd Floor, Road No.11, Green Park Colony, Saroornagar, Hyderabad-500035.
9.Bhongiri Rani ,W/o.Srinias,Age about 37yrs, Occ: Agent in K.C.F, R/o.H.No.1-3-441/3,Banjara Hills, Bhongiri Town ,Yadadiribhongiri Dist-508116.
...Defendants/Opponents /Respondents.

Where As the above named disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription u/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series KTB01M01V Ticket No.13 Which was sanctioned bearing prior sanction order No. Vide PSC No.NG19 0620P069 and date on 19-06-2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act, 1982.
As on the date of filing disputed Claim is Rs.7,82,423-00.
You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Register Office Municipal Complex, Nalgonda town and District, in person duly on Dt. 23-10-2024 At 11-00 A.M., in to show cause why the application should not be complied with that we may cause for to be done.
Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRITCT DISTRICT REGISTAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA.
A.A.C.F.NO/MNL/NLG/ 238 of 2024

Between:-
M/s.KAPIL CHITS (TELANGANA) PVT.LTD, Nalgonda Branch, Represented by its Legal Officer, M.Narsimha Raju, S/o. Pichaiah, Age about 39 yrs, R/o.Nalgonda town & District.
...Plaintiff/Disputant/Petitioner,
AND
- ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మారం నాగేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు లోనవుతున్నాయని, చివరకు కళాశాలలు బంద్ చేయాల్సిన పరిస్థితి తలెత్తిందని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మారం నాగేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను బంద్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్నాయి. కాగా బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని కాకతీయ డిగ్రీ కళాశాల నుండి గడియారం సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసివేశారని దీంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదనచేందారు. టోకెన్లు ఇచ్చి పదినెలలు గడిచినా ఇప్పటి వరకు రీయం బర్స్మెంట్ చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో వుంచుకుని ప్రజాప్రభుత్వం వెంటనే స్పందించి రీయంబర్స్ మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంమ్మోహన్, నరసింహారెడ్డి, జానయ్య, సత్యంగౌడ్, ప్రవీణ్, హనుమంతు, వెంకట్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, కళాశాలల యాజమాన్యాలు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ పేద బీసీ విద్యార్థుల చదువులు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఎంతోమంది పేద విద్యార్థు చదువుకుంటూన్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేసి ప్రతి పేదవాడికి విద్య అందేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి గంగాధర్, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, మహేశ్వరం నరేష్, శైలేందర్, రాములు, సైదా నాయక్, పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సరైనది కాదు

నవతెలంగాణ-చింతపల్లి

ఎస్సీ వర్గీకరణ సరైనది కాదని, వర్గీకరణ చట్ట విరుద్ధమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోల్డ్ సైదులు అన్నారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలంతా అందరూ ఒకటేనని, అందులో మాలలు మాదిగలు అనే ఏర్పాటు ఎందుకని వారన్నారు. కోర్టు తీర్పు సరైనది కాదు అని వారన్నారు. అనంతరం చింతపల్లి మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ని ఏర్పాటు చేశారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ చింతపల్లి మండల కన్వీనర్ గా గాదరి జంగయ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమ నికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు మరియు కో చైర్మన్ విజయ్ కుమార్ రేఖల సైదులు తెలుగు మల్ల యాదగిరి మేకల కృష్ణయ్య గారు మరియు తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక సభ్యులు నల్లవెల్లి సంజీవ గారు అధ్యక్షన అధ్యక్షతగా జరిగింది మండల కో కన్వీనర్ గా గంటల ఆంజనేయులు నిమ్మ వీరయ్య ఆవుల సురేష్ నాగటి వెంకటేష్ భూత మల్లేష్ గాళ్లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కోరే సాయిరాం పూర్తి మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బండి లక్ష్మీకాంత్ దళితులు పాల్గొనడం జరిగింది.

స్వచ్ఛ మిర్యాలగూడను చేసేందుకు సిబ్బంది కృషి చేయాలి :చైర్మెన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీని స్వచ్ఛ మిర్యాలగూడ చేయడంలో పారిశుద్ధ్య సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు చెత్తా ఎత్తే వీల్ బారోలను అందజేసి ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలు అందజేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. మిర్యాలగూడ మునిసిపాలిటీని నంబర్ ఒన్ గా తీర్చి దిద్దేందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి భార్గవ్, కౌన్సిలర్లు అమృతం దుర్గా సత్యం, పోదిల చంద్రకళ, కుర్ర చైతన్య, సాధినేని స్రవంతి, సాదేఖా ఖాదర్, తలకోల సుజాత, ఎం.ఎ.సలీం, మల్గం రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జావాన్లు సాదిక్ అలి, నాగరాజు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత

త్రిపురారం-నవతెలంగాణ

డీఎస్సీ బి2024 ద్వారా నియామకం అయి త్రిపురారం మండలానికి కేటాయించబడ్డ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి రమావత్ రవినాయక్ మండల నియామకం ఉత్తర్వులను బుదవారం అందజేసి అభినందనలు తెలిపారు. పాఠశాల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు.పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఉత్తమ విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఆర్టియు అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, శ్రీనివాస్,ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, విష్ణు, వెంకట్, సతీష్, పాండరి, శివయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర:కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు పోస్టింగ్‌ను ఇచ్చేందుకు ఉద్దేశించిన కౌన్సిలింగ్ ప్రక్రియ మంగళవారం పూర్తి కావడంతో ఉపాధ్యాయులు తమకు కేటాయించిన ఆయా పాఠశాలల్లో బుధవారం చేరారు. మండలంలో 16 మంది టీచర్లు ప్రభుత్వం కొత్తగా నియమితులయ్యారు. అందులో స్కూల్ అసిస్టెంట్లు 07, ఎస్జీటీలు 09 మంది కొత్తగా జాయిన్ అయ్యారు. ఈసందర్భంగా ఏంఈఓ మాట్లాడుతూ అన్ని వృత్తులలో కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవ ప్రదమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీ యూ అధ్యక్షులు దండ విరారెడ్డి,లక్ష్మి ప్రభ, వడ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మేదరి దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సందేహాల నివృత్తి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలో నూతనంగా వివిధ పాఠశాలలకు విధుల నిర్వహణ నిమిత్తం వచ్చిన 12 మంది ఉపాధ్యాయులకు టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సందేహాలను నివృత్తి చేశారు. దరఖాస్తు ఫారాల పంపిణీ, జాయినింగ్ విషయంలో సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు టి నరసింహమూర్తి, కురుమిళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చురుకుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

నవతెలంగాణ-నకిరేకల్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ నమోదు కార్యక్రమం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాడిన అలుగుబెల్లి నర్సిరెడ్డికి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి కుర్మిల, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ముదిరెడ్డి వీరారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా అతని మృతదేహంపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జటంగి ముత్తమ్మ, కాంగ్రెస్ నాయకులు గుత్తా మాధవరెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో



- **వామపక్ష విద్యార్థి సంఘాల మద్దతు**

నవతెలంగాణ-దేవరకొండ

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాల యాజమాన్య ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ రాస్తారోకో కార్యక్రమానికి వామపక్ష విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వదిక బంద్ లో భాగంగా దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాల ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాల ల యాజమాన్యం చేస్తున్న బంద్‌కి వామపక్ష విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించారు. ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల యాజమాన్యం,వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వి విడుదల చేయకపోవడంతో ఈ నిర్వాదిక బంధు నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రకటించారు. గత మూడు ఏళు గా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని,ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్లతోనే ప్రభుత్వం చర్చలు జరిపి విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు భవనాల అద్దెలు, కరెంటు బిల్లులు కట్టలేక ప్రైవేటు విద్యాసంస్థలు మూసివేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో దేవరకొండ కొండమల్లేపల్లి మండలాల ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు ,వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత



నవతెలంగాణ-నాంపల్లి

కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సరం కాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నాంపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎలాగైనా అధికారంలోకి రావాలని అధికారకాంక్షతో ఆరు గ్యారంటీల డ్రామాను మొదలుపెట్టి మహిళలకు నెలకు రూ. 2500, కళ్యాణ లక్ష్మికి రూ.1 లక్షతో పాటుగా తులం బంగారం, విద్యార్థినిలకు ఉచితంగా స్కూటీ, రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు, రూ.2లక్షల రుణమాఫీ, రూ.4వేల పెన్షన్ ఇస్తామని అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా చేపట్టకుండా బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల అప్పును మిగిల్చిందని ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఒక సంవత్సరం లోపలే రూ.80 వేల కోట్ల అప్పులు చేసిందని మీరు చేసిన ఘనత ఏమిటని ప్రశ్నించారు. నేటికీ రైతు భరోసా ఇవ్వకుండా, పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇస్తానన్న 4000 పెన్షన్ ఇవ్వకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తు కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలో, మండలాలలో ప్రభుత్వ పాఠశాలలో ఆదర్శ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించకుండా, పూర్తిస్థాయి అధ్యాపకులను నిర్మించకుండా ప్రజల దృష్టిని మళ్లించడం కోసం కాంగ్రెస్ మార్క్ చూపించడం కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలలో వ్యతిరేకత రావడం జరిగింది కానీ కాంగ్రెస్‌పై ఒక సంవత్సరంలోపే పూర్తి వ్యతిరేకత వచ్చిందని కాంగ్రెస్ రాష్ట్రంలో, దేశంలో తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, చిరుమామిళ్ల గిరిబాబు, పోగుల వెంకట్ రెడ్డి, నాంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-త్రిపురారం

త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు కావడానికి ఉపాధ్యాయులు ఓటును ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ నమోదు చేసుకోవాలని పీఆర్‌టీయూ త్రిపురారం మండల అధ్యక్షుడు పులిపాటి సత్యనారాయణ, బంజార ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. పీఆర్‌టీయూ సంఘం ఆద్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు సంబంధించిన ఫాం-19ను బుధవారం చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించి మాట్లాడుతూ... అర్హత ఉన్న ప్రతి ఉపాద్యాయుడు ఓటు నమోదు చేసుకోవాలని ఫారంను వారు పనిచేస్తున్న మండల తహశీల్దార్ కార్యాలయంలో అందించాలని కోరారు. ఓటు నమోదు కోసం ఉపాద్యాయులు కనీసం మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో పని చేసిన అనుభవం ఉండాలి అని సూచించారు. నమోదు సమయంలో పని చేస్తున్న పాఠశాల, కళాశాల నుంచి సర్వీస్ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ నెంబర్, పాత ఓటర్ ఏపిక్ నంబర్, పాస్ ఫోటో అప్లోడ్ చేయాలని కోరారు. వచ్చే నెల ఆరు వరకు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరుగా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు, జూనియర్, డిగ్రీ కళాశాల, యూనివర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకులు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు సైదయ్య, నరసింహస్వామి, లక్ష్మి, శ్రీనివాస్, విజయలక్ష్మి, ఝాన్సి, నరేందర్, లలిత, నీలిమా, తిరుపతమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎర్ర రవి ఆశయ సాధనకు పోరాడాలి

నవతెలంగాణ-చింతపల్లి

ఎర్ర రవి ఆశయ సాధనకు పోరాడాలని పోరాడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి అన్నారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవి 10వ వర్ధంతి సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని ఆయన స్థూపానికి విద్యార్థి నాయకులు పూలమాల వేసి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ ఎర్ర రవి గారు విద్యార్థుల హక్కుల కోసం, మండల కేంద్రంలో జూనియర్ కళాశాల సాధన కోసం ఉద్యమాలు చేశారని, ప్రభుత్వ హాస్టల్స్, పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని,అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన పోరాటంలో చురుకుగా పాల్గొన్నాడని కొనియాడారు. కామ్రేడ్ ఎర్ర రవి లేని లోటు ఏఐఎస్ఎఫ్ సంఘానికి, విద్యార్థి లోకానికి, పేద ప్రజలకు తీరని లోటు అని, ఆయన ఆశయాల కోసం మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. విద్యార్థులు తమ హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని,విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి, అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయ పశువ్యాధుల నివారణలో భాగంగా పట్టణంలోని పశువైద్యశాలలో పశువులకి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించినట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. జాతీయ స్థాయిలో పశుఆరోగ్య సంరక్షణకు రెండు సంవత్సరాల నుండి ఆరు మాసాలకు ఒక విడత దేశ వ్యాప్తంగా ఏకకాలంలో సాముహికంగా నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు 5వ విడత కార్యక్రమాన్ని నిర్వహించి పశు పోషకులకు అత్యంత ఆర్థిక నష్టం కలిగించే ఈ వ్యాధి గురించి కొన్ని సూచనలు చేశారు. అత్యంత వేగంగా ఒక పశువునుండి మరో పశువుకి పాకుతూ ,ప్రాణాలు తీయకుండా పాడిపశువుల్లో పాడి తగ్గడం సూడి పశువుల్లో అబార్షన్ జరగడం ద్వారా పశుపోషకుల ఆదాయం పై దెబ్బ తీస్తుంది అన్నారు. సూడికి పాడికి ఎలాంటి ఇబ్బంది లేదని నిర్భయంగా రేపు ఈనే పశువులకు సైతం టీకాలు వేయించుకోవచ్చని టీకాల పై అపోహలు వదులివేయాలని సూచించారు.చికిత్స చేసి నప్పటికీ అత్యంత ఖర్చు తప్పితే తిరిగి పూర్తిస్థాయిలో ఉత్పత్తిలోకి పశువులు రావడం జరగకపోగా జబ్బు ప్రభావం కొన్ని సంవత్సరాల వరకు ఉంటుంది అని తెలిపారు. టీకా కార్యక్రమం పకడ్బందీ అమలుకు జాతీయ స్థాయిలో భారత్ పశుదాన్ అప్ ఏర్పాటు చేసి టీకా చేసే పశువుల వివరాలను ఏరోజుకారోజు పశువుల చెవిపోగుల సంఖ్యలతో అప్లోడ్ చేయడం జరుతుంది అన్నారు.దేశంలో గాలికుంటు వ్యాధి ని శాశ్వతంగా నిర్మూలించడానికి నిర్వహిస్తున్న టీకాలు నవంబర్ 14 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, పట్టణంలోని పశుపోషకులు విధిగా తమ పశువులు అన్నింటికీ టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్తమములో సిబ్బంది ప్రశాంత్, చంద్రకళ, పశుపోషకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలను అఖిలపక్ష కమిటీలుగా మార్చాలి

నవతెలంగాణ-పాలకీడు

ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఇందిరమ్మ కమిటీల పేరిట అంతర్లీనంగా కాంగ్రెస్ కమిటీలుగా ఏర్పరిచే కుట్రలో భాగమేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విమర్శించారు. లబ్ధిదారుల ఎంపిక న్యాయంగా జరగాలంటే ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు అమలుతోపాటు, అన్ని రాజకీయ పక్షాలను చేర్చి అఖిలపక్ష కమిటీలుగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లు అందలేదని, ఇప్పుడు రాష్ట్రంలో ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న పేదల ఆశలపై నీళ్లు చల్లొద్దని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం పున ఆలోచన చేయాలని కోరారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా అప్పయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఆత్మకూరు(ఎస్) మండల సీపీఐ(ఎం) కార్యదర్శిగా ఏపూరు గ్రామానికి చెందిన అవిరె అప్పయ్య 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పయ్య రాజకీయ నేపథ్యం 1990 లో సిఐ కాల్పుల కేసులో 45 రోజులు జైలు జీవితం గడిపారు. 1995లో ఏపూరు నుండి ఎంపీటీసీ గా గెలిచారు. మధ్యంతరంగా 3 నెలల పాటు ఆత్మకూరుఎస్ ఎంపిపిగా 1995 నుండి 2000 సంవత్సరం వరకు వైస్ ఎంపిపి గా పనిచేశారు. ఏపూర్ గ్రామ శాఖ కార్యదర్శిగా 3 పర్యాయాలు, మండల కమిటీ సభ్యులు గా పనిచేసినారు. నిమ్మికల్ గ్రామం లో జరిగిన 6 మండల మహా సభ లో మొదటి సారి మండల కార్యదర్శిగా ఏపూర్ లో 7 వ మండల మహాసభ 2వ సారి నిమ్మికల్ లో జరిగిన 8వ మండల మహాసభలో 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నిక కు సహకరించిన సీపీఎం జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీపీఎంనీ బలోపేతం చేయడానికి కోసం కృషి చేస్తానని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని, పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.20వేల ఖరీదు చేసే ప్రింటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల, దాతల సహకారంతో పాఠశాలకు అన్ని హంగులు సమకూరుతున్నాయని, అన్ని సౌకర్యాలు సమకూర్చుకుంటున్నామని, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 15 నుండి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ తెలిపారు. దానిలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని రామాపురం, నరసయ్యగూడెంలో 5 ఆవులు 185 గేదెలకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సబేరా, ఇస్మాయిల్, విజయ్, సంపత్, స్వప్న, భాస్కర్ గోపాలమిత్రలు సైదులు, భుజంగరావు, సాయి కృష్ణ పాల్గొన్నారు.

నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రొసీడింగ్ పత్రాల జారీ

నవతెలంగాణ-తిరుమలగిరి

డీఎస్సీ-2024 లో భాగంగా తిరుమలగిరి మండలంలో ప్రాథమిక స్థాయి అనగా ఎస్జీటీలు 25 మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లు 7 ఏడుగురు ఉపాధ్యాయులు మొత్తంగా 32 మంది ఉపాధ్యాయులు మండలంలో గల ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలకు ఎంపిక కావడం జరిగింది.ఈ మేరకు వారికి మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రొసీడింగ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెరుగుతుందనిత్యావసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి అన్నారు బుధవారం వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత రెండు సంవత్సరాల క్రితం చేసుకున్న అగ్రిమెంటు అక్టోబర్ 2024 తో ముగుస్తుందన్నారు గతంలో కార్మికులకు ఇస్తున్న వేతనాలపై 3 వేల రూపాయ అదనంగా పెంచాలన్నారు అలవెన్స్ ఇవ్వాలన్నారు రైస్ మిల్లుల యజమాన్యం వేతనాల పెంపు విషయంలో సానుకూలదృక్పథంతో వ్యవహరించారన్నారు పట్టణంలో మిగతా కార్మిక సంఘాలతో కలిసి మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకయ్య మామిడి వీరబాబు శీలం శ్రీహరి గంటా రాంబాబు నాగరాజు వీరయ్య శ్రీను వెంకయ్య పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

పత్తి రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం ఎర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం ఉమ్మడి పీఏ పల్లి మండలంలోని చిలుక మర్రి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ తిరుమల కాటన్ జిన్నింగ్ మిల్లులో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ పత్తి రైతులు తేమ లేని నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర రూ 7300 పొందాలన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు దారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను త్వరలోనే నేరవేరుస్తుందన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అర్థం లేని ఆరోపణలు చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్లు జాల నర్సింహా రెడ్డి,వేణుధర్ రెడ్డి,కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,శీలం శేఖర్ రెడ్డి,శంకర్ నాయక్,దస్రు నాయక్, తిలక్ రెడ్డి, సీనియర్ నాయకులు, మార్కెట్ కార్యదర్శి యం.కిరణ్ కుమార్, సీసీఐ ఇన్చార్జి యం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'నా భర్త ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోండి'

నవతెలంగాణ-తుంగతుర్తి

తన భర్తను అక్రమ కేసులో ఇరికించి మానసికంగా కృంగిపోయేటట్లు చేయడంతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని తనకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన మృతుడు తాడూరి కృష్ణ(33) భార్య తాడూరి అనిత తెలిపిన వివరాల ప్రకారం.. తన భర్త అదే గ్రామంలోని ఒక మహిళతో అక్రమ సంబంధం ఉందని నేపంతో తరచూ గొడవలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ విషయంపై గత రెండు నెలల క్రితం తన భర్త అగు తాడూరి కృష్ణ పై మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. దీంతో పోలీసులు తన భర్తను కొట్టారని ఆరోపించింది. దీంతో తన భర్త మానసికంగా తీవ్ర మనోవేదనకు గురయ్యాడని తెలిపింది. ఎలాంటి అక్రమ సంబంధం లేకుండానే తన భర్త పై కావాలని మహిళ ఫిర్యాదు చేసిందని వాపోయింది. తన భర్తపై కేసు పెట్టడానికి పెద్ద మనుషుల ప్రోత్సాహంతోటే మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని తెలిపింది. ఆ గ్రామ పెద్దమనుషులు అయిన చిట్యాల రాఘవరెడ్డి, తొట్ల శ్రీనివాస్, చల్లగుండ్ల వెంకన్న, చల్లగుండ్ల రాములమ్మ, అవిలయ్యలు మహిళ అయిన కసరబోయిన రేణుకతో కావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించారని ఆరోపించింది. అంతేగాక దసరా రోజున వెంకన్న ఇల్లు తగులబెట్టిన కేసులో తన భర్త పై కేసు పెట్టారని ఆరోపించింది. తన భర్త మనస్థాపానికి గురై ఈనెల 15న అనగా మంగళవారం మా యొక్క వ్యవసాయ క్షేత్రంలో క్రిమిసంహారక మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడి స్పృహ తప్పి పడిపోయాడని తెలిపింది.దీంతో అతడిని మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట తరలించగా చనిపోయాడని ఆ సమయంలో అతని షర్ట్ జేబులో తన మరణానికి గ్రామంలోని ఏడుగురు పెద్దమనుషులే కారణమని వారి పేర్లు రాసి ఉత్తరాన్ని జేబులో పెట్టుకున్నాడని తెలిపింది.పోలీసులు ఆ ఉత్తరాన్ని స్వాధీనం చేసుకున్నారని తన భర్త ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన గ్రామానికి చెందిన ఏడుగురు పెద్దమనుషులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు.

మహనీయులకు పూలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి

సమగ్ర కులగణన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తిరుమలగిరి పట్టణంలోని మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలతో పుష్పాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుండి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కులగణన చేయాలని చెప్పి, మీరు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని చెప్పి పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రకాల ఆందోళన కార్యక్రమాలతో పాటు నిర్మాణాత్మక కార్యక్రమాలు అదేవిధంగా జాతీయస్థాయిలో ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయాన్ని ముట్టడించడం ,రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన పై బీసీ సమాజం చేస్తున్నటువంటి ఆందోళనలను చూసి పార్టీ ఇచ్చినటువంటి హామీని అమలు పరుస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్రంలో కులగణన 60 రోజుల్లో పూర్తి చేయాలని చెప్పి జీవో నెంబర్ 18ని తీసుకొని వచ్చి ప్లానింగ్ డిపార్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇది బిసిల పోరాటా విజయమని అన్నారు. రాష్ట్రంలో కులగణన ప్రక్రియను ప్రారంభించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం నుండి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ నాయకులు, కుల సంఘ నాయకులు, కొత్తగట్టు మల్లయ్య, చిర్రబోయిన హనుమంతు యాదవ్, మెల్కాపురి శ్రీకాంత్‌గౌడ్, వంగరి బ్రహ్మం, సోమరాజు, స్వాతి సోమేష్,ముద్దంగుల యాదగిరి, కాసాని శ్యామ్ యాదవ్, మద్దూరి రాములు, దేవులపల్లి గణేష్, గూడూరు వెంకన్న, రమేష్, కిరణ్ కుమార్, పులిమామిడి నరేష్, వీడం శ్రీనివాస్, ఎంగోజు మహేందర్, సిరిగిరి సోమరాజు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-కోదాడటౌన్

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని టీపీసీసీ డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయిమ్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గ స్థాయి బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు.నేటి యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు.ఓటమి విజయానికి నాంది అని క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోదాడకు చెందిన మహేంద్ర యూత్ అండ్ టీం, ద్వితీయ బహుమతి లగాన్ అండ్ టీం, తృతీయ బహుమతి పోలీస్ టీం, నాలుగవ బహుమతి క్యాంప్ టీం లు గెలుపొందాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్, పంది తిరపయ్య, కర్ల సుందర్ బాబు, నాగరాజు,షేక్ మస్తాన్, షేక్ అలీమ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా నాట్యమండలి జీవనది లాంటిది'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రజానాట్యమండలి ఒక సజీవ జీవనది లాంటిదని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు దేశంలో గత 8 దశాబ్దాలకు పైగా ప్రజల గొంతుకగా ప్రజానాట్యమండలి నిలిచిందన్నారు నాటి బ్రిటిష్ పాలకులకు రాష్ట్రంలో నిజాం నవాబు సృష్టించిన అరాచకా లు మరియు దుశ్చర్యలను కళారూపాలుగా మార్చి ప్రజలలో చైతన్యం తెచ్చిందన్నారు నాటి ప్రభుత్వాలు ప్రజానాట్యమండలిని నిషేధించిన 1974 సంవత్సరంలో తిరిగి పునరుద్ధరించినట్లు తెలిపారు నేటికీ 50 సంవత్సరాలు అయిన సందర్భంగా జిల్లాలో అన్ని ప్రాంతాలలో కళాజాతలు నిర్వహిస్తూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు దొంత గాని సత్యనారాయణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు ప్రజానాట్యమండలి నిర్మాణ బాధ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి గోపబోయిన వెంకటేశ్వర్లు గోవిందు ఈసం రాములు తదితరులు పాల్గొన్నారు

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి వంగవీటి శ్రీనివాసరావు సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ గోవింద నవీన్ లు అన్నారు.బుధవారం కోదాడ పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడి చేతిలో సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిదని సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ ఈ చట్టంపై అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి వంగవీటి శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ గోవింద నవీన్, గోపి,ముత్తయ్య, వికిల్, అమీర్, వీరబాబు, నాగ చారి, నాగార్జున, రామారావు, కోట బాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

దర్శనం ప్రవళ్లికకు డాక్టరేట్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దర్శనం ప్రవళ్లిక ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ అవార్డును అందుకున్నారు. తెలంగాణలో చేనేత కార్మికుల సామాజిక-ఆర్థిక స్థితిపై పరిశోధన చేశారు. ఆమెకు డాక్టర్ కెబి రత్నకుమారి గైడ్‌గా వ్యవహరించారు. డాక్టరేట్ అవార్డు అందుకున్న ప్రవళ్లిక నల్లగొండ జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కాలేజ్‌లో ఇంటర్మీడియట్, మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. పీజీ (ఎకనామిక్స్) ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ప్రస్తుతం గిరిజన గురుకుల కళాశాలో అధ్యాపకురాలుగా పని చేస్తున్నారు.

విధులలో చేరిన నూతన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మర్రిగూడ

ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ఎన్నికై మండలానికి అలాట్ అయిన ఉపాధ్యాయులు విధులలో చేరటం జరిగింది. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ వారికి జాయినింగ్ ఆర్డర్ కాపీలను అందజేయడం జరిగింది. లెంకలపల్లి ప్రాథమిక పాఠశాలకు చాట హేమలత,షేక్ కరీం, మంధల విగ్నేష్, చెరుకు జగదీష్ ఎరగండ్లపల్లి ప్రాథమిక పాఠశాలకు దేశ భవ్యశ్రీ, సరంపేట ప్రాథమిక పాఠశాలకు గెంటల అశోక్, వెంకెపల్లి తండా ప్రాథమిక పాఠశాలకు మాలే నాగేంద్ర, బట్లపల్లి ప్రాథమిక పాఠశాలకు సభావత్ ప్రియాంక విధులలో చేరడం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో రాజకీయ నాయకుల జోక్యం వద్దు

- **సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**

నవతెలంగాణ-అడ్డ గూడూరు

ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో రాజకీయ నాయకుల జోక్యం వద్దని సీపీఐ(ఎం) అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను సీపీఎంగా స్వాగతీస్తుందన్నారు. ఎందుకు అంటే గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కేవలం వాళ్ల పార్టీ నాయకులకు మాత్రమే పెట్టుకొని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, చిత్తలూరి మల్లయ్య,శీలం శ్రీనివాస్,గుడెపు ఎల్లయ్య,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు జలప్రదాత బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు జల ప్రదాతగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోనున్నారని రాజపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సరైన వర్షాలు లేని రాజపేట మండలానికి మల్లన్న సాగర్ ద్వారా నీళ్లను వదిలిన ఘనత బీర్ల ఐలయ్యకే దక్కిందన్నారు. 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలం సస్యశ్యామలం కానుందని, గొలుసు కట్టు చెరువులు నీటితో నిండనున్నాయని అన్నారు. ప్రభుత్వ నిధులు లేదా సొంత నిధులతో రాజపేట మండలానికి కాల్వల ద్వారా సాగునీరు అందిస్తానని బీర్ల ఐలయ్య చెప్పడంతో పార్టీలకతీతంగా రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారని, దీంతో శాశ్వత సమస్య పరిష్కారం కానుందని సురేష్ అన్నారు.

లక్కీడ్రాలో గెలుపొందిన స్కూటర్ అందజేత

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రంలో రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన రాజపేట మధిర గ్రామం బంటుగూడెంకు చెందిన కర్రె మన్విత్‌కు గెలుపొందిన స్కూటర్ బహుమతిని ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, కంకణా ధారణ భక్తులు ఎస్సైని సత్కరించారు. అనంతరం దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సొంత వాహనంలో ఆస్పత్రికి తరలించి ఆర్థిక సాయం చేసిన గౌటె లక్ష్మణ్

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేటకు చెందిన మెరుగు శ్రీను తీవ్ర అస్వస్థతకు మంగళవారం రాత్రి అస్వస్థతకు గురికాగా వెంటనే స్పందించిన గౌటే లక్ష్మణ్ తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించడమే కాకుండా రూ. 4000 ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సురేష్ , పెంట సత్యనారాయణ, చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పంతులు, బల్ల నారాయణ. కోయ కనకయ్య, గౌట్ అరుణ్, పుల్లం గారి వంశీ, దార్ల రాజు తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారి వెంట ఉండి వాహనంలో ఆసుపత్రికి తరలించడమే కాకుండా ఆర్థిక సాయం చేసిన గౌటే లక్ష్మణ్ ను పలువురు అభినందించారు.

21న సీపీఐ(ఎం) పట్టణ రెండవ మహాసభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ఈనెల 21 తేది న వైఎస్ఎన్ గార్డెన్లో జరిగే, సిపిఐఎం పట్టణ మహాసభను జయప్రదం చేయాలని, సిపిఐఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికులు పేదల సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఐ ఎం పట్టణ మహాసభకు పట్టణ ప్రజలు మద్దతు తెలిపాలని అన్నారు. ఆలేరు పట్టణంలో సిపిఐ ఎం పార్టీకి గొప్ప చరిత్ర ఉందని, అనేకమంది అమరుల స్ఫూర్తితో పార్టీ నిరంతరం పీడిత ప్రజల పక్షాన, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకంగా పోరాట లు నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్, గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, వడ్డేమాన్ విప్లవ్, చేన్న రాజేష్, భువనగిరి గణేష్, చెక్క పరశురాములు, ఘనగాని రాజు, ముత్యం రామచందర్, ఎర్ర రాజు,ఎండి ఖలీల్ ,ఎండి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన పై అవగాహన సదస్సు

- **కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి**

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మూసీ ప్రక్షాళన కార్యక్రమంపై మూసీ నది పరివాహక ప్రాంత రైతులకు అవగాహన సదస్సును భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఈనెల 8న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళన పై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వేగంగా కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రైతులందరికీ మూసి ప్రక్షాళన పై అవగాహన కల్పించడానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మూసి నది పరివాహక ప్రాంతంలోని ఎమ్మెల్యేలతో కలిసి అవగాహన సదస్సును ఏర్పాటు చేసినందున నది పరివాహక ప్రాంతంలోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సదరం క్యాంపు లో సౌకర్యాలు మెరుగుపరచాలి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలోని సదరం క్యాంపులో సౌకర్యాలు మెరుగుపరచాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ఆస్పత్రిలోని సదరం క్యాంపును సందర్శించి ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వికలాంగులకు, ఆసుపత్రిలో కనీసం కూర్చోవడానికి కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేయుటలో అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. సగానికి పైగా వికలాంగులు నిలబడి క్యాంపు లో పరీక్షలు చేయించుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఉదయం 9 గంటలకే జిల్లా ఆసుపత్రికి చేరుకున్న వికలాంగులు, కూర్చోవడానికి కనీసం కుర్చీలు లేక గంటల తరబడి నిలబడి డాక్టర్ల కోసం వేచి ఉండాల్సి వస్తుందని ఆయన అన్నారు. జిల్లా ఆస్పత్రి లోని డ్యూటీ డాక్టర్లు ఉదయం 11 గంటలకు గానీ ఆసుపత్రి కి రావడం లేదని, డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని ఆయన ఆరోపించారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం, సదరం క్యాంపు లో కానీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-గుండాల

గుంతల మయంగా మారిన బీటీ రోడ్లకు నిధులు కేటాయించి మట్టి రోడ్లను బీటీగా మార్చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీతారాంపురం సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం కొలిచెలిమ అబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే సీతారాంపురం గ్రామాన్ని దత్తత తీసుకున్నప్పటికీ ఆలేరు-గుండాల మండలాలను కలుపుతూ వెల్మజాల నుండి రామారం వరకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదని విమర్శించారు. గుండాల నుండి నూనెగూడెం మీదుగా ఎస్ జే రోడ్డు వరకు, గుండాల నుండి గంగాపురం మీదుగా ఎస్ జే రోడ్డు వరకు రోడ్లన్ని గుంతల మయంగా మారడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గుండాల నుండి వస్తాకొండూరు, గంగాపురం నుండి మరిపడిగ, రామారం నుండి అంబాల వరకు ఉన్న మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు తగినన్ని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,నోముల సంపత్,మదన్మోహన్,వేణు,రాజు పాల్గొన్నారు.

7వ మండల మహాసభలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-బొమ్మలరామారం

7వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. బుధవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశాన్ని కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 18న బొమ్మలరామారం మండలంలో నిర్వహిస్తున్న మహాసభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మహాసభకు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ హాజరవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం,నాయకులు సల్లూరి కుమార్ ,లక్ష్మయ్య, పున్నమ్మ,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరం మండల పరిధిలో పనిచేసే గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణా కార్యక్రమం బుధవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి జ్యోతి కుమార్ హాజరై మాట్లాడారు. గ్రామస్థాయిలో పనిచేసే మంచినీటి సహాయకులకు పరిశుభ్రమైన వాటర్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. నీటి సరఫరా, సమస్యలు తలెత్తినప్పుడు ఎలా వ్యవహరించాలి, ముఖ్యంగా గ్రామస్థాయిలో ఓపెన్ కులాయిల పట్ల ఏ విధంగా వ్యవహరించాలనేది చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజతివిక్రమ్, డిఈఈ పి. ప్రశాంత్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శిల్ప, సుప్రియ, పర్యవేక్షలు జ్ఞాన ప్రకాశ్, పంచాయతీలో వాటర్ మ్యాన్, కారోబార్లు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు జర్నలిస్టుల సత్కారం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన సిల్వేరు బాలరాజు గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బుధవారం రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ చేనేత శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంట రమేష్, అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు కోశాధికారి, కనకుంట్ల శేఖర్, ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు, తదితరులున్నారు.

స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బీఈడీ అభ్యర్థులతో భర్తీ చేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బీఈడీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని బీఈడీ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షులు జక్కి నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నాడు బీబీనగర్ తాసీల్దార్ శ్రీధర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ ఎస్జీటి అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్‌లో ప్రమోషన్ ఇవ్వడం వల్ల ఎస్ఎం పోస్టులు చాలా తగ్గిపోయాయని బీఈడీ అభ్యర్థులకు మాత్రం ఎస్జిటిలో అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రెండు శాతం జనాభా లేని వాళ్లకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లిందని ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ తర్వాత జనరల్ కోటాలో ఈడబ్ల్యూఎస్ వారికి అవకాశం ఇవ్వాల్సి ఉండగా మొత్తం పోస్టుల్లో ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వరకు గ్రూప్ పరీక్షలన్నీ వాయిదా వేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఈడీ అభ్యర్థులు బద్దం జ్యోతి, సోమ మహేష్, దాసరి అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గోపరాజుపల్లి నుండి మూసీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

గోపరాజుపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి సీపీఐ(ఎం) 11వ గ్రామ శాఖ మహాసభ సీనియర్ నాయకులు గాజుల మల్లయ్య అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి మూసీ యేటి వరకు రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం ప్రయాణం కొనసాగిస్తారని ప్రస్తుతమున్న మట్టి రోడ్డు గుంతల మయమై రైతులను ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి గోపరాజుపల్లి గ్రామంలో పాల సెంటర్ నుండి మూసీ యేటి వరకు, వేములకొండ చెరువు వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని వెంటనే వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్మశాన వాటిక ఎదురుగా ఉన్న 4వ వార్డు కాలనీలో సీసీ రోడ్డును నిర్మాణం చేయాలన్నారు. అర్హులైన వృద్ధులందరికీ వృద్ధాప్య పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని, ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లను నిర్మాణం చేపట్టాలన్నారు. గోపరాజుపల్లి శివారు నుండి దుప్పెల్లి వరకు బీటి రోడ్డు నిర్మించాలని, గ్రామంలో అర్హులఅందరికీ రైతు రుణమాఫీని చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పిన్ పట్టాలను ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం) నూతన శాఖ కార్యదర్శిగా ఏనుగుల నరసింహ, సహాయ కార్యదర్శిగా సలిగంజి రాజయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు సలిగంజి నరసింహ,గాజుల వెంకటేశం, మంద సంజీవ,సలిగంజి మురళీకృష్ణ,గణేష్, గాజుల పద్మ తదితరులు పాల్గొన్నారు.